విజ్ఞాన్స్ అధ్యాపకుడికి పీహెచ్‌డీ

విశాలాంధ్ర-గుంటూరు : విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ ఈదర దీపక్ చౌదరికు తమ యూనివర్సిటీ సీఎస్ఈ విభాగంలో బుధవారం పీహెచ్‌డీ పట్టా అందించిందని వర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.నాగ భూషణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 'డిజైన్ ఆఫ్ డీప్ లెర్నింగ్ ఫ్రేమ్‌వర్క్ ఫర్ యాస్పెక్ట్ బేస్డ్ ఒపీనియన్ మైనింగ్ ఆన్ యూజర్ జెనరేటెడ్ కంటెంట్ ఇన్ ఎలక్ట్రానిక్ మీడియా' అనే అంశంపై పరిశోధన చేశారని తెలియజేశారు. ఈయనకు విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని సీఎస్ఈ విభాగం డీన్, ప్రొఫెసర్ డాక్టర్ కేవీ క్రిష్ణకిషోర్ గైడ్‌గా వ్యవహరించారన్నారు. ఆయన్ను వర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది అభినందించారు.

బుడంపాడులో వెహికల్స్ స్క్రాపింగ్ యూనిట్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : దక్షిణ భారత్ గుంటూరు జిల్లా బుడంపాడులో తొలిసారిగా రిజిస్టర్ వెహికల్ స్క్రాపింగ్ ఏర్పాటుకు అనుమతి లభించినట్లు గుంటూరు ఉప రవాణా కమిషనర్ షేక్. కరీం బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వాహనదారులు కాలం చెల్లిన లేదా రోడ్డు మీద తిరగటానికి వీలుకాని వాహనాలకు ఆర్‌వీఎస్ఎఫ్ విధానం ద్వారా విక్రయించి సంబంధిత ఆర్‌వీఎస్ఎఫ్ యూనిట్ వారి దగ్గర నుంచి డిపాజిట్ సర్టిఫికెట్ పొందవచ్చన్నారు. ఈ డిపాజిట్ సర్టిఫికెట్ కలిగిన వ్యక్తులు మరలా కొత్త వాహనాలు కొనుగోలు చేసినప్పుడు ప్రభుత్వం ఇచ్చే రాయితీలకు అర్హులవుతారని తెలిపారు.

టీడీపీ నాయకుల అరెస్ట్

విశాలాంధ్ర-ఫిరంగిపురం: రాష్ట్రంలో జరుగుతున్న అక్రమ ఇసుక రీచ్ మైనింగ్‌కి సంబంధించి ఇబ్రహీంపట్నంలో మైనింగ్ అండ్ జియాలజీ డైరెక్టర్ కార్యాలయ ముట్టడికి వెళ్తున్న ఫిరంగిపురం మండల టీడిపి నాయకులకు పోలీసులు బుధవారం నోటీసులు ఇచ్చి హౌస్ అరెస్ట్ చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు గుంటూరు జిల్లా పార్టీ అధ్యక్షులు, తాడికొండ నియోజక ఇన్‌చార్జి తెనాలి శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ముట్టడి కార్యక్రమానికి వెళ్ళకుండా పోలీసులు అక్రమ అరెస్టులు చేయడం అన్యాయమని అరెస్టైన టీడిపి నాయకులు మండల టీడిపి అధ్యక్షులు మండవ నర్సింహారావు, ముఖ్య కార్యదర్శి కటికల రామ కోటేశ్వరరావు(రాము), మండల ఐటీడిపి కన్వీనర్ పచ్చల రత్నరాజు ఆవేదన వ్యక్తం చేశారు.

చైనా, పాకిస్థాన్‌లపై అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్వదేశంలో పరిస్థితులు బాగోలేనప్పుడు పొరుగు దేశాలుపై విరుచుకుపడటం పాకిస్తాన్, చైనాలు అనుసరిస్తున్న వైఖరి అని, భారత నాయకులు, సైనికుల స్థైర్యాన్ని దెబ్బతీయటమే ఆ దేశాల ముఖ్యోద్దేశమని ప్రముఖ విశ్లేషకులు ఆర్.వీ సింగరయ్య అన్నారు. స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో అరుణాచల్ ప్రదేశ్, అక్సాయ్ చిన్‌లు తనవిగా చూపించుకుంటూ చైనా విడుదల చేసిన మ్యాప్‌పై బుధవారం చర్చ జరిగింది. ఈ సందర్భంగా సింగరయ్య మాట్లాడుతూ చంద్రయాన్-3 మిషన్ విజయవంతం కావటంతో ఆనందంతో ఉన్న భారత్‌ను మానసికంగా దెబ్బతీయటానికి ఇది సమయమని చైనా భావిస్తూ 2023 చైనా ఎడిషన్ పేరుతో ఒక మ్యాప్ విడుదల చేసిందన్నారు. చైనాలో అంతర్గత పరిస్థితులు ఏమంత సానుకూలంగా లేవని, ఇలాంటి పరిస్థితుల్లో పొరుగుదేశంపై విరుచుకుని పడటం ద్వారా స్వదేశంలో ప్రజల అభిమానాన్ని చూరగొనాలన్నది చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ వ్యూమహమన్నారు. ఈ కార్యక్రమంలో కొండా శివరామిరెడ్డి, సీహెచ్.ప్రసాద్, వెంకటరత్నం, సాంబయ్య తదితరులు ఉన్నారు.

ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్

విశాలాంధ్ర-తెనాలి : మార్కెట్ బ్రిడ్జి వద్దగల చెరుకుపల్లి బస్టాండు నుండి కొత్తవంతెన వరకు ఆటోలు ఎక్కువగా పెట్టడం గమనించిన ట్రాఫిక్ ఎస్ఐ శివరామయ్య చెరుకుపల్లి, కొల్లూరు, వేమూరు, కూచిపూడి, పరిమి గ్రామాల ఆటోడ్రైవర్లందరినీ పిలిపించి వారిని ఒక్కొక్క స్టాండుకు, ఒక్కొక్క ఆటో మాత్రమే చెరుకుపల్లి బస్టాండ్- కొత్తవంతెన వరకు కేవలం ఆరు ఆటలు ఉండే విధంగా నియంత్రించారు. మిగిలిన ఆటోలు కొత్తవంతెన దాటిన తర్వాతనే రోడ్డు మీద అడ్డం లేకుండా ఒక పక్కన నిలుపుకోవాలని తెలియజేశారు. పరిమితికి మించి ఎక్కువమంది ప్యాసింజర్స్‌ని ఎక్కించకూడదని, మద్యం తాగి ఆటోలు నడపరాదని, ఆటోలు వెనక ప్రక్క డోర్లు తీసి ప్రజలను ఎక్కించుకూడదని, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారు ఆటోలు నడపరాదని చెప్పారు.

పరిటాలకు ఘన నివాళి

విశాలాంధ్ర, తెనాలి : పరిటాల రవీంద్ర 65వ జయంతి సందర్భంగా నందులపేట 6వ వార్డులో ఆయన విగ్రహానికి ఘనంగా నివాళ్ళు అర్పించారు. వార్డు కౌన్సిలర్ కొర్రపాటి లక్ష్మీశ్రీనివాస్ మాట్లాడుతూ రాయలసీమలో ఫాక్షన్ రాజకీయాలకు ఎదురొడ్డి పోరాడిన గొప్ప యోధుడని కీర్తించారు. కార్యక్రమంలో 6, 38వ వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్న వారందరికీ కౌన్సిలర్ ధన్యవాదాలు తెలిపారు.

ఓటర్ వెరిఫికేషన్ జాగ్రత్తగా చేయాలి : కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: నూరు శాతం పారదర్శక ఓటర్ల జాబితా సిద్ధం అయ్యేలా బీఎల్ఓలు అత్యంత జాగ్రత్తగా ఓటర్ వెరిఫికేషన్ చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి అన్నారు. బుధవారం నగర తూర్పు ఈఆర్ఓ, కమిషనర్ కీర్తి చేకూరి, పశ్చిమ ఈఆర్ఓ, అదనపు కమిషనర్ పెద్ది రోజా, ఏఈఆర్ఓలతో కలిసి 94 గుంటూరు పశ్చిమ, 95 గుంటూరు తూర్పు నియోజకవర్గాల్లోని ఎల్.ఐ.సి.కాలని, తుఫాన్ నగర్, అశోక్ నగర్, కొత్తపేట తదితర ప్రాంతాల్లో డోర్ టు డోర్ ఓటర్ సర్వేలో అందిన అర్జీలను, 2022 నుండి తొలగించిన ఓట్ల రీ వెరిఫికేషన్ వివరాలను కలెక్టర్ నేరుగా పరిశీలించి, అర్జీదారులతో, ఓటర్లతో మాట్లాడారు. ప్రతి బిఎల్ఓ తన పరిధిలో ఓటర్ల లిస్టు సమగ్రంగా, పారదర్శకంగా ఉండేలా భాధ్యత తీసుకోవాలని, సూపర్వైజరి అధికారులు ప్రతి ఓటు తొలగింపు, మార్పు, చేర్పులను నేరుగా తనిఖీ చేసిన తర్వాతనే ఆమోదించాలన్నారు. పర్యటనలో డిప్యూటీ కమిషనర్లు బి.శ్రీనివాసరావు, టి.వెంకట కృష్ణయ్య, సిహెచ్.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

సీసీఆర్సీ కార్డులు లక్ష్యాల మేరకు అందించాలి

జిల్లాలో కౌలు రైతులందరికి సీసీఆర్సీ కార్డులు నిర్దేశిత లక్ష్యాల మేరకు అందించేలా రెవెన్యూ , వ్యవసాయ శాఖాధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు. బుధవారం కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి జీఈఆర్, హౌసింగ్, ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలు, ఉపాధి హామీ పథకం, వ్యవసాయ శాఖ, పశు సంవర్ధక శాఖ, గడప గడపకు మన ప్రభుత్వ, జగనన్నకు చెబుదాం అంశాలపై మున్సిపల్ కమిషనర్లు, ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు, యంపీడీఓలు, ఎంఈఓలు, పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ కౌలు రైతులందరికి సీసీఆర్సీ కార్డులు అందించేందుకు గ్రామాల్లో వ్యవసాయ సహాయకులు, రెవెన్యూ అధికారులు భూ యజమానులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించేలా తహశీల్దార్లు, మండల వ్యవసాయ అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ చర్యలు తీసుకోవాలన్నారు. జగనన్నకు చెబుదాం అర్జీలను దరఖాస్తుదారులు సంతృప్తి చెందేలా మెరుగా పరిష్కరించాలన్నారు. ప్రభుత్వ భవనాల పెండింగ్ పనులను సెప్టెంబర్ 15 నాటికి పూర్తి చేసి వినియోగంలోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. హౌసింగ్ పీడీ వేణుగోపాల్, డ్వామా పీడీ యుగంధర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి : కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: క్రీడల పట్ల ఆసక్తి కల్గిన యువతకు ఆడుదాం ఆంధ్ర ద్వారా మంచి అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని, నగర యువత సద్వినియోగం చేసుకోవాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి బుధవారం ఒక ప్రకటనలో కోరారు. అక్టోబర్ 2 నుండి జరిగే ఆడుదాం ఆంధ్ర ద్వారా 15 ఏళ్ల పైబడి క్రీడల పట్ల ఆసక్తి ఉండి, అవకాశం కోసం ఎదురు చూసే వారికి రాష్ట్ర ప్రభుత్వం మంచి అవకాశం కల్పిస్తుందన్నారు. వాలీబాల్, కబాడీ, ఖోఖో, క్రికెట్, బ్యాడ్మింటన్ విభాగాల్లో గ్రామ, వార్డు సచివాలయాల స్థాయి నుండి మండల, అసెంబ్లీ నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయి వరకూ ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆయా స్థాయిల్లో నగదు బహుమతులు కూడా అందించడం జరుగుతుందని తెలిపారు. వార్డ్ సచివాలయాల్లో అడ్మిన్, ఎడ్యుకేషన్ కార్యదర్శులు సచివాలయం పరిధిలో క్రీడల పట్ల ఆసక్తి ఉన్న వారి నుండి వివరాలు తీసుకొని ఆన్ లైన్ చేయాలని, ప్రతి క్రీడాకారునికి అకనాలేడ్జ్ ఇవ్వాలన్నారు. నగర యువత పెద్ద ఎత్తున క్రీడా పోటీల్లో పాల్గొని గుంటూరు నగరానికి రాష్ట్ర స్థాయిలో మంచి గుర్తింపు తీసుకురావాలని కోరారు.

నోట్: యాడ్ అబ్లిగేషన్ న్యూస్

'సుమేధ' హైస్కూల్లో రాఖీ వేడుకలు

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: స్థానిక ఎన్జీజీవోస్ కాలనీ లోని 'సుమేధ హైస్కూల్'లో బుధవారం రాఖీ పండుగ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రావణ పౌర్ణమి నాడు ఈ రాఖీ పండుగ వస్తుందని, ప్రతి అక్క చెల్లి వారి సోదరుని క్షేమాన్ని కోరుతూ వారి కుడి చేతికి రాఖీ కడతారని తెలిపారు. సోదరీ సోదరుల ప్రేమకు చిహ్నం ఈ రాఖీ పండుగ అని వివరించారు. అనంతరం బాలికలు బాలుర కుడిచేతికి రాఖీ కట్టి పరస్పరం మిఠాయిలు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జీజీహెచ్‌లో విజయవంతంగా 'గుండె ఆపరేషన్లు'

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గరంలోని గుండారావు పేటకు చెందిన గోన చార్లస్ కుమార్ (34) ఈ నెల 21న గుంటూరు ప్రభుత్వ సమగ్ర (జీజీహెచ్)ఆసుపత్రిలోని కార్డియాలజీ ఓపీకి వచ్చారు. అక్కడ వైద్య పరీక్షలు చేసి కార్డియో థొరసిక్ విభాగానికి పంపారు. దీంతో డాక్టర్ గోపాలకృష్ణ గోఖలే ఆధ్వర్యంలో డాక్టర్ కుప్పు స్వామి, డాక్టర్ ప్రభోద బృందం గుండె చికిత్సలో పాల్గొని విజయవంతంగా ఆపరేషన్ చేశారు. మరో పేషంట్ పి.కోటేశ్వరరావు (60)పిడుగురాళ్లకు చెందిన వారు. బుధవారం ఆయనకు కూడా ఆపరేషన్ చేశారు. డాక్టర్ చంద్ర కుమార్, డాక్టర్ విజయలక్ష్మిలు ఆపరేషన్ చేసి విజయవంతం చేశారు. రెండు గుండె శస్త్ర చికిత్సలు చేసిన వైద్య బృందానికి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనస్థిషియా వైద్యులు డాక్టర్ సుధాకర్, డాక్టర్ రామరాజు పాల్గొన్నారు.

చిగురుపాటి సుబ్బారావును పరామర్శించిన అబద్దయ్య

విశాలాంధ్ర-తాడేపల్లి : ఇటీవల గుండె ఆపరేషన్ చేయించుకొని హాస్పిటల్ నుంచి డిశ్చార్జ్ అయిన గుండిమెడ గ్రామ పార్టీ అధ్యక్షులు చిగురుపాటి సుబ్బారావుని మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు పార్లమెంట్ కార్యనిర్వహణ కార్యదర్శి కాసింఖాన్, మంగళగిరి నియోజకవర్గ బీసీ సెల్ అధికార ప్రతినిధి నల్లిబోయిన శ్రీనివాసరావు, తాడేపల్లి మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గుండిమెడ రమేష్ బాబు, కొలనుకొండ గ్రామ పార్టీ అధ్యక్షులు కంచర్ల రంగారావు, గుండిమెడ గ్రామ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నామతోటి రాంబాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు కొమ్మారెడ్డి వెంకటేశ్వరరావు, తురకా నాగరాజు, మట్టిపల్లి వెంకటేశ్వరావు పాల్గొన్నారు.

ఏఎన్‌యూలో 'ఆఖరి యోధులు' పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర-గుంటూరు : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ప్రఖ్యాత సంపాదకులు, రామన్ మెగసెసే అవార్డు గ్రహీత, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ గౌరవ డాక్టరేట్ గ్రహీత పాలగుమ్మి సాయినాథ్‌తో ముఖాముఖి కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా 'ఆఖరి యోధులు'(స్వతంత్ర పోరాట పదాతి సైనికులు) పుస్తక ఆవిష్కరణ మహోత్సవం జరిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దేశంలోనే మొట్టమొదటిసారిగా రైతు సమస్యల మీద, వారి సంక్షేమం కోసం ఒక అధ్యయన కమిటీని వేసి తగిన విధంగా ఆదుకున్న ఘన ఖ్యాతి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డిదేనని పాలగుమ్మి సాయినాథ్ కొనియాడారు. దేశానికి అన్నం పెట్టే రైతు సంక్షేమమే దేశ సంక్షేమమని తెలిపారు. సాంకేతిక ప్రగతితో పాటు, ప్రజల సమ్మిళిత, సంతులిత అభివృద్ధి మాత్రమే నిజమైన మానవ వికాసానికి ప్రతీక అని అన్నారు. ప్రపంచ దేశాల చారిత్రక సత్యాలను భావితరాలకు తెలియజేసి ఎటువంటి సైద్ధాంతిక ఆరోపణలు, నూతన ప్రతిపాదనలు లేకుండా ఉన్నది ఉన్నట్లుగా భావితరాలకు చూపాలని సూచించారు. ఏఎన్‌యూ ఉపకులపతి ఆచార్య పి.రాజశేఖర్ సభాధ్యక్షత వహించారు. విశ్వవిద్యాలయ రెక్టార్ ఆచార్య పి.వరప్రసాద మూర్తి, విశ్వ విద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ, విశ్వవిద్యాలయ అంతర్గత కళాశాలల ప్రాచార్యులు కె.గంగాధరరావు, సిహెచ్ స్వరూప రాణి, పి.జాన్సన్, పి.సిద్ధయ్య, ఇ.శ్రీనివాస రెడ్డి, విశ్వ విద్యాలయ ఆచార్యులు బి.నాగరాజు, జి.అనిత, కె.మధుబాబు పాల్గొన్నారు.

దస్తావేజు లేఖర్ల నిరసన

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి సబ్ రిజిస్ట్రారు వారి కార్యాలయంలో దస్తావేజు లేఖర్లు, వారి సహాయకులు, డీటీపీ ఆపరేటర్లు, స్టాంప్ వెండర్లు పెన్ డౌన్ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ప్రజల ఆస్తులకు సంబంధించి యాజమాన్య హక్కు పత్రాలైన డాక్యుమెంట్ల రూపకల్పన విధానాన్ని పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో తీసుకొచ్చేందుకు ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఈ విధానం ప్రజలలో తమ ఆస్తుల పట్ల భయాన్ని డాక్యుమెంట్ రైటర్లలో అభద్రతా భావాన్ని కలిగిస్తోంది. కొత్త విధానం కోసం ప్రభుత్వం కార్డు ప్రైమ్ 2.0 సాఫ్ట్‌వేర్ రూపొందించగా రిజిస్ట్రేషన్ వెబ్‌సైట్‌కు దానిని అనుసంధానం చేశారు. ప్రభుత్వం దస్తావేజు లేఖర్ల పొట్టకొడుతుందని దస్తావేజు లేఖర్లు వాపోతున్నారు. ఇందులో భాగంగా కార్డు ప్రైమ్‌కు నిరసనగా గురువారం కూడా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు దస్తావేజు లేఖర్లు తెలిపారు. పెన్ డౌన్ కార్యక్రమానికి కక్షిదారులు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో లేఖర్లు యద్దనపూడి శివయ్య, వంగా వెంకటరెడ్డి, కుక్కమళ్ళ జయరాజు, రాయుడు ధనుంజయరావు, పడిగి ప్రభుదాసు, కూరపాటి కిషోర్, పుల్లా వెంకటకృష్ణ, శాంబ్రావు శ్రీను, విస్సా మురళికృష్ణ, రాచకొండ అంకమరావు, మక్కెన ప్రకాష్, అజ్మీర బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కామ్రేడ్ కపర్ది శతజయంతి ఉత్సవాలు

విశాలాంధ్ర-తెనాలి : ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు భారతకమ్యూనిస్టు పార్టీ నాయకుడు కార్మికోద్యమ నిర్మాత కామ్రేడ్ ఎం.వి.యస్.కపర్ది శతజయంతి ఉత్సవాలలో భాగంగా గుంటూరు, కొత్తపేట వేములపల్లి శ్రీకృష్ణ హాల్, మల్లయ్య లింగం భవన్‌లో సెప్టెంబర్ 3వ తేదీ ఆదివారం ఉదయం 10.30 గంటలకు జరుగుతుందని ఎఐటీయుసి ప్రధాన కార్యదర్శి యం.హనుమంతరావు తెలిపారు. తెనాలిలో ప్రజాసంఘాల కూడలీలలో జరిగిన గ్రూపు సమావేశాల్లో ఆయన మాట్లాడారు. గుంటూరులో జరిగే ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ ఆంధ్రప్రదేశ్ గౌరవ అధ్యక్షులు కామ్రేడ్ వి.రాధాకృష్ణమూర్తి అధ్యక్షత వహిస్తారు. రాష్ట్ర ఏఐటీయూసీ జనరల్ సెక్రటరీ జి.వోబులేసు సభా పరిచయం నిర్వహిస్తారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ విశ్రాంత ఆచార్యులు జి.హరగోపాల్, పౌరహక్కుల ఉద్యమ నాయకులు 'వర్ధమాన ఆర్థిక' సామాజిక, రాజకీయ పరిస్థితులు - కార్మికవర్గం పాత్ర అనే అంశంపైన, ఆచార్య నాగార్జున యూనివర్సిటి డిపార్ట్‌మెంట్ ఆఫ్ పొలిటికల్ సైన్సెస్ ప్రొఫెసర్ వి.అంజిరెడ్డి, భారత ప్రజాస్వామ్యం - రాజ్యాంగం- ఒక పరిశీలన అనే అంశంపైన ప్రసంగిస్తారని చెప్పారు. కేంద్రసాహిత్య అకాడమీ సభ్యులు కపర్ది కుమారుడు మందలపర్తి కిషోర్‌లు ప్రసంగిస్తారని తెలిపారు. కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కపర్ది తన వచ్చిన ఆస్తియావత్తు పీడిత తాడిత ప్రజల కోసం సమాజ సేవలోను కమ్యూనిస్టు పార్టీలోను ఖర్చు చేశారని కపర్ది కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రలో ఒక ప్రత్యేక అధ్యాయమని అంకిత భావంతో పార్టీకి జీవితాంతం కృషి చేశారని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఎ.అరుణ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు కరపత్రాన్ని విడుదల చేశారు.

రెల్లి జాతి ఆత్మగౌరవాన్ని పెంచిన పవన్ కళ్యాణ్

విశాలాంధ్ర-గుంటూరు : తాను రెల్లి కులాన్ని స్వీకరిస్తున్నట్లు ప్రకటించటమే కాకుండా తన జన్మదిన వేడుకల్ని కూడా రెల్లి కాలనీల్లో జరపాలంటూ పిలుపునిచ్చిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రెల్లి జాతి ఆత్మగౌరవాన్ని పెంచారని జనసేన పార్టీ నగర అధ్యక్షుడు నేరేళ్ళ సురేష్ అన్నారు. రెల్లి యువత రాష్ట్ర నాయకుడు సోమి ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక కొండా వెంకటప్పయ్య కాలనీలో రెల్లి కులస్తులు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న నేరేళ్ళ సురేష్ మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో ఏ రాజకీయ నాయకుడు కూడా రెల్లి కులస్తుల జీవన విధానం గురించి, వృత్తి రీత్యా వాళ్ళు ఎదురుకుంటున్న సమస్యల గురించి ఆలోచించలేదన్నారు. రాష్ట్ర కార్యదర్శి వడ్రాణం మార్కండేయబాబు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ప్రజా శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు సేవా కార్యక్రమాలను చేపట్టాలని కోరారు. రాష్ట్ర కార్మిక సంఘ నాయకులు సోమి శంకరరావు మాట్లాడుతూ రెల్లి కులాన్ని స్వీకరిస్తున్నట్లు పవన్ కళ్యాణ్ ప్రకటించిన రోజే మా గుండెల్లో ఆయనకి గుడి కట్టుకున్నామన్నారు. పవన్ కళ్యాణ్‌ను ముఖ్యమంత్రిగా చేయటమే లక్ష్యంగా ముందుకు సాగుతామని అన్నారు. ఆళ్ళ హరి, ఉప్పు వెంకట రత్తయ్య, బండారు రవీంద్ర, మెహబూబ్ బాషా, బుడంపాడు కోటి, తోట కార్తిక్, పులిగడ్డ గోపి, మిరియాల వెంకట్, చెన్నం శ్రీకాంత్, సయ్యద్ షర్ఫుద్దీన్, కదిరి సంజీవ్, గద్దం రోశయ్య, కాటూరి శ్రీను, మాడుగుల వెంకటేశ్వరరావు, నాని, నరసింహారావు పాల్గొన్నారు.

టీడీపీకి మహిళలు పట్టం కట్టాలి : కోవెలమూడి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం మహిళలు టీడీపీకి పట్టం కట్టాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గం ఇన్చార్జ్ కోవెలమూడి రవీంద్ర కోరారు. బుధవారం స్థానిక 44 డివిజన్లోని నాయుడుపేటలో డివిజన్ అధ్యక్షుడు ఎర్రకుల శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలు దాసరి జ్యోతి, క్లస్టర్ ఇంచార్జ్ కన్నసాని బాజీలతో కలిసి మహాశక్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. రాఖీపౌర్ణమిని పురస్కరించుకుని నియోజకవర్గ మహిళలు కోవెలమూడి రవీంద్ర కు రాఖీ కట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మహానాడులో చంద్రబాబు ప్రకటించిన మేనిఫెస్టో ప్రజలను ఆకట్టుకుంటుంద ని అన్నారు. మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన వైసీపీని గద్దె దించాలన్నారు. కార్యక్రమంలో పూల విజయలక్ష్మి, సభాపతి విజయలక్ష్మి, నేపాకా పద్మా తదితరులు పాల్గొన్నారు.

ఆరో రోజు గడపగడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర, తెనాలి : కొలకలూరు గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం వల్లూరి వారి చెరువు సెంటర్ వద్ద నుండి 7వ రోజు తెనాలి నియోజకవర్గ శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్ ప్రారంభించారు. ప్రభుత్వం అందించిన ప్రభుత్వ సంక్షేమ పథకాలను గురించి వివరించారు. ఈ పథకాల ద్వారా ప్రజలు లబ్ధిపొందారని వివరిం చారు. జరగబోయే ఎన్నికల్లో కూడా జగనన్న ప్రభుత్వాన్ని గెలిపించి ప్రజలు జగనన్న సేవలను అందుకోవాలని ఆకాంక్షించారు. చెన్నుబోయిన శ్రీనివాసరావు, కోడూరి స్వప్న, రమేష్, దోసపాటి నాగదేవి, చక్కా సీతమ్మ, పార్టీ నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ కాశీవిశ్వేశ్వర స్వామి దేవస్థానం, సుద్దపల్లి గ్రామం, చేబ్రోలు మండలము, గుంటూరు జిల్లా

టెండరు ప్రకటన

గుంటూరు జిల్లా, చేబ్రోలు మండలం, సుద్దపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ కాశీవిశ్వేశ్వరస్వామి వారి దేవస్థానమునకు చెందిన పనికి గాను రిజిస్టర్డ్ కాంట్రాక్టర్ల నుండి సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. ది.31-08-2023 నుండి ది.11-09-2023 వరకు టెండరు షెడ్యూల్స్ కొరకు దరఖాస్తులు స్వీకరించబడును. టెండరు షెడ్యూల్స్ కొరకు ది.12-09-2023 నుండి ది.13-09-2023 వరకు మా కార్యాలయము నందు సంప్రదించవలెను. టెండరు దరఖాస్తుతో పాటు టెండరు ధరావత్తు డిమాండ్ డ్రాఫ్ట్ గాని,నగదు చెల్లించిన రశీదుగాని జతపరచవలెను. పూర్తిచేసిన టెండర్లు ది.14-09-2023న ఉ॥గం॥12-00ల లోపు స్వీకరించబడి, అదేరోజు సాయంత్రం గం॥4-00లకు మాకార్యాలయము నందు కార్యనిర్వాహణాధికారి గారిచే సీలువేసిన టెండర్లు తెరువబడును. ఇతర వివరముల కొరకు మా కార్యాలయము పనిదినములలో సంప్రదించవచ్చును.

వ.నెం.	పనివివరము	అంచనా విలువ రూ.	టెండరు ధరావత్తు	టెండరు షెడ్యూలుఖరీదు	పనిపూర్తి చేయు కాలము
1	విమాన గోపురము రీ ప్లాస్టింగ్ చేయుట	2,40,000/-	2,500/-	300/-	1 నెల

స్థలము : సుద్దపల్లి
తేది : 30-08-2023.

ఇట్లు
కార్యనిర్వాహణాధికారి

విశాలాంధ్ర
గుంటూరు జిల్లా

ఉడత శ్యాంసుందర్రావుకు ఘన నివాళి

విశాలాంధ్ర-మంగళగిరి : పట్టణంలోని ఇందిరా నగర్ సీపీఐ శాఖ మాజీ కార్యదర్శి, సీనియర్ నాయకులు కామ్రేడ్ ఉడత శ్యాం సుందర్రావు మంగళవారం రాత్రి అనారోగ్య కారణంగా మృతి చెందారు. ఆయన భౌతికకాయాన్ని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వర రావు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్ బుధవారం సందర్శించి పార్టీ జెండా కప్పి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, పిల్లలమర్రి నాగేశ్వరరావు, జాలాది జాన్ బాబు, బత్తూరి మోహన్‌రావు, ఉడత శ్రీనివాసరావు, గోహార్ జానీ, ఆళ్ళమూడి హనోక్ బాబు, ఇందిరా నగర్ శాఖ కార్యకర్తలు, నాయకులు తదితరులు ఉన్నారు.

ఆర్యవైశ్యుల సేవలు ప్రశంసనీయం

విశాలాంధ్ర-గుంటూరు : తాము అర్జించిన ద్రవ్యంలో కొంత భాగాన్ని దేవాలయాలు ధర్మసత్రాలు నిర్మించడంతోపాటు సమాజంలో ఉన్న అట్టడుగు వర్గాల ప్రజల అభ్యున్నతికి పెద్దఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహించటం ఆర్యవైశ్యులకే సొంతమని బృందావన్ గార్డెన్స్ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం పాలకమండలి అధ్యక్షులు, ప్రముఖ ఆడిటర్ చిటిపోతు మస్తానయ్య అన్నారు. శ్రీ డోగిపర్తి సుబ్బారావు శ్రీ సీతారామ కళ్యాణ మందిరం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో బృందావన్ గార్డెన్స్ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం పద్మావతి కల్యాణ వేదికపై పేద వృద్ధులకు, దివ్యాంగులకు, అనాథ బాలలకు చెందిన 20 స్వచ్ఛంద సంస్థలకు వస్త్రాలు, బియ్యం, పప్పు ధాన్యాలు, సోపులు, పేస్టులు వంటి నిత్యావసరాలతో పాటు దోవతులు గ్రైండర్లు, మిక్సర్లు, వాషింగ్ మిషన్లు, వీల్ చైర్లు పెద్దఎత్తున అందజేశారు. డీఎస్ కళ్యాణ మందిరం మేనేజింగ్ ట్రస్టీ డోగిపర్తి అనంత సాంబశివరావు అధ్యక్షత వహించగా కార్యక్రమ నిర్వాహకులు శివమోహన్ రావు ప్రసంగించారు. వాసవి మహిళా క్లబ్స్ జిల్లా పూర్వ గవర్నర్ డోగిపర్తి సుజాత సభ నిర్వహించగా కార్యక్రమంలో ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ కేవీఆర్ సుబ్బారావు, డీఏ సాంబశివరావు, సుబ్రహ్మణ్యం, రామారావు, లక్ష్మణరావు, సహర్ష జ్యువెలర్స్ శ్రీహర్ష, శ్రీహంస జ్యూయలర్స్ శ్రీ చక్ర, డోగిపర్తి సుబ్బారావు రక్తసంబంధీకులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

పోసాని ఖబర్దార్

విశాలాంధ్ర-పెదకాకాని : సినీ రచయిత, నటుడు, పెదకాకాని గ్రామవాసి పోసాని కృష్ణమురళి గత కొన్ని రోజులుగా తెలుగుదేశం పార్టీపైన.. లోకేష్, చంద్రబాబుపైన ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని మండల టీడీపీ అధ్యక్షులు వలివేటి మురళీకృష్ణ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మాజీ శాసనసభ్యులు దూళిపాళ్ల నరేంద్రపైన కూడా అవాకులు చవాకులు పెలేటం సరైన విధానం కాదని అన్నారు. నీతికి నిజాయితీకి మారుపేరైన నరేంద్రపై అవినీతి ఆరోపణ చేయటం సరైన విధానం కాదన్నారు. నీకు దమ్ము ధైర్యం ఉంటే ఆరోపణలపై పెదకాకాని శివాలయంలో ప్రమాణం చేద్దామని సవాల్ విసిరారు. జగన్‌మోహన్ రెడ్డి వేసే బిస్కెట్లకు రుచి మరిగి ఎలా పడితే అలా మాట్లాడితే పద్ధతిగా ఉండదని, ఇంకొకసారి ఇలాంటి పిచ్చికూతలు కూస్తే సొంత గ్రామంలో కూడా తిరగనీయమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ శివాలయం చైర్మన్ దర్శి భాస్కరరావు, పెద్ది రాదా, మైనారిటీ నాయకులు అల్లావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

నా పొలంకు రక్షణ కల్పించాలి: బాధితుడు

విశాలాంధ్ర-ఫిరంగిపురం: అమీనాబాదు గ్రామానికి చెందిన షేక్ బాజీ సహీద్‌కు సర్వే నెం-354-1బి1లో ఉన్న 2.20సెంట్లు తన సొంత భూమిని ఈ నెల 28వ తేదిన వైకాపా నాయకుడు గుంటూరు జిడిసిసి చైర్మన్ రాతంశెట్టి రామాంజనేయులు(లాలుపురం రాము) ఆక్రమించుకోవడానికి అతని అనుచరులైన రహీం, షేక్ రఫి ద్వారా తన భూమిలోకి వచ్చి భూమిని బాగు చేస్తుండగా సమాచారం తెలుసుకొని పొలం వద్దకు వెళ్ళి నా భూమిని ఎందుకు బాగు చేస్తున్నారని ప్రశ్నించానని దీంతో వారు నాపై దురుసుగా మాట్లాడుతూ ఈ పొలం లాలుపురం రాముదని నీ దిక్కున్న చోట చెప్పుకోమని బెదిరించారని బుధవారం విలేకరుల ఎదుట వాపోయాడు. బాదితుడు బాజి వెంటనే ఫిరంగిపురం పోలీసు స్టేషన్‌లో పొలం ఆక్రమణకు ప్రయత్నియించిన రాముపై, అనుచరులపై పోలీసులకు ఫిర్యాదు చేశానని రాము వలన నాకు ప్రాణ హాని ఉందని తన అనుచరులతో బెదిరిస్తున్నాడని దయ చేసి నాపొలం ఆక్రమణకు గురికాకుండా చేసి వారి నుంచి తనకు రక్షణ కల్పించాలని పేర్కొన్నాడు.

కేర్ వెల్‌లో నేడు 'ఉచిత మెడికల్ క్యాంప్'

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న పేషంట్ల కోసం ఈ నెల 31న మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు స్థానిక గుంటూరువారితోట 7వ లైనులో ఉన్న 'కేర్ వెల్ హాస్పిటల్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు గ్యాస్ట్రో అండ్ లివర్ స్పెషలిస్ట్ డాక్టర్ నాగూర్‌బాషా బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. లివర్ పని తీరును తెలియజేసే రూ.10వేలు విలువ చేసే ఫైబ్రోస్కాన్ ఉచితంగా చేయడం జరుగుతుందన్నారు. పరీక్షలు చేయించుకోవాలనుకున్న వారు 8341713713, 9854757999 సంప్రదించాలని తెలియజేశారు.

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL
D.No.31-31-21, SRI SAI BABA STREET, DABAGARDENS, VISAKHAPATNAM.

O.A. No. 140 / 2020

Between:
UNION BANK OF INDIA, Lakshmipuram Branch, Rep.by its Branch Manager,Lakshmipuram, Guntur. ...APPLICANT
AND
M/s.Srinidhi Maize Suppliers, rep. by its Proprietor & Others. ...DEFENDANTS

To:
D-1:M/s.Srinidhi Maize Suppliers, rep. by its Proprietor-Alokam Sudhakar Babu, S/o. Krishnaiah,R/o. Dr.No.6-12-20, Room No.2, 1st Floor, 12/2 Line, Arundelpet, Guntur-522 002.
D-2:Alokam Sudhakar Babu, S/o. Krishnaiah,R/o. Flat No.301, Chigurupati Elite, 2nd Line,Vijayapuri Colony, Guntur-522 007.
Guarantors:
D-3:Alokam Silpa, W/o. Sudhakar Babu, R/o. Flat No.301, Chigurupati Towers, 11th Line, Sri Ram Nagar Colony, Near Inner Ring Road, Guntur-6.
D-4:Bhavirisetty Hanumantha Rao, S/o. China Narasimha Rao,R/o. Dr.No.2-122, Malladi Village, Amaravathi Mandal, Guntur-522 020.
D-5:Vempa Srinivasa Rao, S/o. Samba Siva Rao, R/o.Dr.No.3-79, Malladi Village, Amaravathi Mandal, Guntur-522 020.

SUMMONS BY WAY OF PAPER PUBLICATION
WHEREAS the applicant has instituted an application U/S 19 of the Recovery of Debts due to Banks and Financial Institutions Act. 1993 against you for the recovery of some mentioned therein together with current and future interest and other reliefs. You are here by summoned to appear and file return statement before this tribunal at **10.30am** or at such time immediately thereafter according to the convenience of Tribunal on **07-09-2023** to answer the claim. If you intend to file any documents, you may file the same with a list along with the written statement. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader/Advocate duly instructed. Take notice that, in default of, your appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.
REGISTRAR, DEBTS RECOVERY TRIBUNAL, VISAKHAPATNAM

IN THE COURT OF HONOURABLE V ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT VIJAYAWADA
OS.No. 2431/2022

Between:
1) P. VanajaKumari and another - Plaintiffs
And
1) Smt. A.Jyothna @ Mary Josephine and two others - Defendants

To
1) Smt. A.Jyothna@Mary Josephine, D/o. Bhimisettly Jacob, occ: staff Nurse, (a) Nulakapeta village, Krishna nagar panchayat, Tadepalli Mandal, Guntur Dt, AP. (b) C/o Mary Margaret, Gr.C H.No. 47/A, Rama Krishna Residency, Chintal Basti, Hyderabad . 500040. Working at (c) Govt.Hospital, Rampachodavaram, Alluri Seetha Rama Raju Dt., AP.

Take notice that, the plaintiff has filed the above suit against you and others for declaration to declare the plaintiffs 1 & 2 are the legal heirs of the deceased **Addagatla Bala Mohan.**
The above suit is posted for your appearance on **20.09.2023 at 10.30 am** You are intimated to contest the matter you may appear by person or through counsel failing which you may be declares ex-parte and the matter will be proceeded further in your absence .
(BY ORDER OF THE COURT)
B.DAVID RATNA KUMAR
P.NEHEMIAH, ADVOCATES
VIJAYAWADA
cell : 9848172660, 8885880539

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL
D.No.31-31-21, SRI SAI BABA STREET, DABAGARDENS, VISAKHAPATNAM.

O.A. No. 568 / 2023

Between:
UNION BANK OF INDIA, Pattabhipuram Branch, Rep. by its Chief Manager, Pattabhipuram, Guntur. ...APPLICANT
AND
Tadepalli Satish Babu & Another ...DEFENDANTS

To:
D-1:Tadepalli Satish Babu, S/o. Hanumantha Rao.
D-2:Tadepalli Naga Venkata Radhika, W/o. T. Satish Babu. Both are R/o. Sri Sai Chaitanya School, Sai Chaitanya Road, Santosh Nagar, NGO Colony extension, Guntur.

SUMMONS BY WAY OF PAPER PUBLICATION
WHEREAS the applicant has instituted an application U/S 19 of the Recovery of Debts due to Banks and Financial Institutions Act. 1993 against you for the recovery of some mentioned therein together with current and future interest and other reliefs. You are here by summoned to appear and file return statement before this tribunal at **10.30am** or at such time immediately thereafter according to the convenience of Tribunal on **11-09-2023** to answer the claim. If you intend to file any documents, you may file the same with a list along with the written statement. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader/Advocate duly instructed. Take notice that, in default of, your appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.
REGISTRAR, DEBTS RECOVERY TRIBUNAL, VISAKHAPATNAM

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL
D.No.31-31-21, SRI SAI BABA STREET, DABAGARDENS, VISAKHAPATNAM.

O.A. No. 773 / 2021

Between:
UCO BANK, Main Branch,9/1, Arundelpet, Guntur City, Guntur Dist, A.P.-522002. Rep. by its Assistant General Manager. ..APPLICANT
AND
Kasina Surya Prakash Reddy & Another. ...DEFENDANTS

To:
D-1:Kasina Surya Prakash Reddy, S/o. Rama Krishna Reddy. (Applicant) R/o.Dr.No.25-16/48/A, 12/3 Line, Srinivasa Rao Thota, Guntur-522 004.
D-2:Shaik Sabeeha Banu, W/o.Kasina Surya Prakash Reddy.(Co-Applicant),R/o.Dr.No.25-16/48/A, 12/3 Line, Srinivasa Rao Thota, Guntur-4.

SUMMONS BY WAY OF PAPER PUBLICATION
WHEREAS the applicant has instituted an application U/S 19 of the Recovery of Debts due to Banks and Financial Institutions Act. 1993 against you for the recovery of some mentioned therein together with current and future interest and other reliefs. You are here by summoned to appear and file return statement before this tribunal at **10.30am** or at such time immediately thereafter according to the convenience of Tribunal on **18-09-2023** to answer the claim. If you intend to file any documents, you may file the same with a list along with the written statement. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader/Advocate duly instructed. Take notice that, in default of, your appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.
REGISTRAR, DEBTS RECOVERY TRIBUNAL, VISAKHAPATNAM

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL
D.No.31-31-21, SRI SAI BABA STREET, DABAGARDENS, VISAKHAPATNAM.

O.A. No. 826 / 2021

Between:
Union Bank of India,(e-Andhra Bank),Hindu College Campus Branch, Market Center, Guntur Dist., Rep. by its Chief Manager. ...APPLICANT
AND
M/s.Siddiq Iron Enterprises, Rep. by its Proprietor & Others. ...DEFENDANTS

To:
D-1:M/s.Siddiq Iron Enterprises, Rep. by its Proprietor - Shaik Siddique, S/o. Saida, R/o. Shop No.25-A, BR Stadium, Galib Market, Ponnur Road, Guntur-522 001.
D-2:Shaik Siddique, S/o. Saida. (Proprietor),R/o. Dr.No.17-12-293/1, Golusu Kondala Rao Nagar, 5th Line, Guntur-522 002.
D-3:Shaik Zuleakha, W/o. Saida. (Guarantor), R/o.Dr.No.17-12-293/1, Golusu Kondala Rao Nagar, 5th Line, Guntur-522 002.
D-4:Shaik Akbar, S/o. Saleem.(Guarantor),R/o. Dr.No.18-13-40, Syed Khan Street, Chinna Bazar, Guntur-522 001.

SUMMONS BY WAY OF PAPER PUBLICATION
WHEREAS the applicant has instituted an application U/S 19 of the Recovery of Debts due to Banks and Financial Institutions Act. 1993 against you for the recovery of some mentioned therein together with current and future interest and other reliefs. You are here by summoned to appear and file return statement before this tribunal at **10.30am** or at such time immediately thereafter according to the convenience of Tribunal on **26-09-2023** to answer the claim. If you intend to file any documents, you may file the same with a list along with the written statement. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader/Advocate duly instructed. Take notice that, in default of, your appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.
REGISTRAR, DEBTS RECOVERY TRIBUNAL, VISAKHAPATNAM

విశాలాంధ్ర
పల్నాడు జిల్లా

'ధనలక్ష్మి' విద్యార్థినులకు బంగారు పతకాలు

విశాలాంధ్ర-ఈపూరు : కళాశాలలలో విద్యను అభ్యసించడం వలన చదువుతో పాటు, క్రీడాంశాలలోనూ ఇతర పోటీ పరీక్షలలోనూ విద్యార్థులు ప్రగతిని సాధించడంతో పాటు, వారు జీవితంలో ఉన్నత స్థాయికి త్వరితగతిన చేరేలా నాయకత్వ లక్షణాలు అలవడుతాయని ధనలక్ష్మి వ్యాయామ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చుండు వెంకటరావు అన్నారు. మండలంలోని ముప్పాళ్ళ గ్రామం ధనలక్ష్మి వ్యాయామ కళాశాలలో బీపీఈడీ(2015-17) విద్యను అభ్యసించిన గల్లా అపర్ణ అలాగే ఎంపీఈడీ(2016-18) మిరియాల నవ్యలు మంగళవారం ఆచార్య నాగార్జున యూనివర్సిటీ స్నాతకోత్సవంలో బంగారు పతకం సాధించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చుండు వెంకటరావు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినులను సెక్రటరీ మరియు కరస్పాండెంట్ మేదరమెట్ల రామశేషగిరిరావు, అధ్యాపకులు బలరాం నాయక్, ఎం.సురేష్, వై.సురేష్, ఎం.దాసు తదితరులు అభినందించారు.

జగనన్న పాల వెల్లువతో పాడి రైతులకు మేలు

విశాలాంధ్ర-ఈపూరు : జగనన్న పాల వెల్లువ పాడి రైతులకు మేలు చేసే కార్యక్రమమని, మెరుగైన ధర అందించి, ప్రైవేట్ పాల డెయిరీల దోపిడీ నుంచి వారిని కాపాడేందుకే రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిందని నరసరావుపేట డివిజన్ పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు డాక్టర్ పి.రామారావు అన్నారు. బుధవారం మండలంలోని ఇనిమేళ్ల చిట్టా పురం గ్రామ సచివాలయ పరిధిలో మహిళా పాడి రైతులకు జగనన్న పాల వెల్లువ పథకంలో భాగంగా రుణమేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన పి.రామారావు మాట్లాడుతూ మహిళా పాడి రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడానికి అధిక పాల దిగుబడిని ఇచ్చే పాడి గేదెలు కొనుగోలు నిమిత్తం రుణాలు మంజూరు చేస్తారని తెలియజేశారు. రుణ మేళాలో 95 మంది మహిళ పాడి రైతులు దరఖాస్తు చేసుకున్నారని, వీరందరికీ జీడీసీసీ బ్యాంకు ద్వారా రుణాలను మంజూరు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎన్‌సీహెచ్ నరసింహులు, ఈపూరు పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పయ్యావుల శ్రీనివాసమూర్తి, ముప్పాళ్ళ పశువైద్యాధికారిణి ఎం.సునీత, సీసీ హనుమంతరావు, డీఆర్‌డీఏ వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

పాదయాత్రకు తరలిరావాలి

విశాలాంధ్ర-పెదకూరపాడు : నియోజకవర్గ పరిధిలోని అమరావతి, పెదకూరపాడు, అచ్చంపేట, క్రోసూరు, బెల్లంకొండ మండల నాయకులు, కార్యకర్తలు ఈ నెల 31వ తేదీన అమరావతిలో జరుగనున్న పాదయాత్రకు తరలిరావాలని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువ నాయకుడు నారా లోకేష్ యువగళం పాదయాత్ర 200 రోజులైన సందర్భంగా శ్రీధర్ 31న ఉదయం 8 గంటలకు అమరావతిలో బస్టాండ్ దగ్గర ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం నుంచి ధరణికోట బుద్ధుడు బొమ్మ వరకు పాదయాత్ర చేస్తున్నట్లు చెప్పారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ పాదయాత్రలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

జిల్లా వైసీపీ ఉపాధ్యక్షుడిగా యోహాన్

విశాలాంధ్ర-పెదకూరపాడు : గ్రామానికి చెందిన నల్లపాటి యోహాన్‌ని పల్నాడు జిల్లా వైఎస్సార్‌సీపీ ఉపాధ్యక్షులుగా నియమించినందుకు బుధవారం గుంటూరులోని ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి దుశ్శాలువాతో సన్మానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాలో పార్టీని పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సారధ్యంలో ముందుకు తీసుకువెళ్ళటానికి కృషి చేయాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ గెలుపులో కీలకపాత్ర వహించాలన్నారు. మార్కెట్ యార్డు ఛైర్మన్ ఈద సాంబిరెడ్డి, మాగులూరి అనిల్ కుమార్, బత్తుల రాజేంద్ర, ఎంపీపీ బెల్లంకొండ మీరయ్య, మండల వైసీపీ కన్వీనర్ మస్తాన్ షరీఫ్, భయంకర శుభాని, వైస్ ఎంపీపీ భాషకారు బాబు, ఆదాము, షఫీ తదితరులు యోహాన్‌ను సత్కరించారు.

అనుబంధానికి ప్రతీకే రక్షాబంధన్

విశాలాంధ్ర-పెదకూరపాడు : అనురాగాలకు ఆప్యాయతలకు మానవ సంబంధాలకు ప్రతీకే రక్షాబంధన్ అని సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ వేలంగిణి జ్యోతి అన్నారు. పెదకూరపాడులోని సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బుధవారం రాఖీ పౌర్ణమి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిస్టర్ జ్యోతి మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా చాలా ఘనంగా ప్రతిఒక్కరూ జరుపుకునే పండుగ రక్షాబంధన్ అన్నారు. మానవ సంబంధాలు ఉన్నత విలువలతో సజీవంగా నిలవడానికి ఈ రక్షాబంధన్ తోడ్పడుతుందన్నారు. అనంతరం విద్యార్థులచే ఒకరి చేత ఒకరికి రాఖీలను కట్టించి సోదరా భావంతో మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రామంలో ప్రత్యేకాధికారి పరిశీలన

విశాలాంధ్ర-నూజెండ్ల : మండలంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు త్వరితగతిన పూర్తి చేయాలని మండల ప్రత్యేక అధికారి, వినుకొండ సహాయ వ్యవసాయ సంచాలకులు బోయపాటి రవిబాబు అన్నారు. వి.అప్పాపురం గ్రామంలో స్థానిక జగనన్న కాలనీలో ఇళ్ళ నిర్మాణం, జగనన్న పాలవెల్లువ, ఇనాం భూముల సర్వే, పాఠశాలలో నాడు-నేడు పనులను బుధవారం పరిశీలించారు. అనంతరం గ్రామ సచివాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. కౌలుకు సాగు చేసే రైతులకు పంట సాగు హక్కు పత్రాలు మంజూరు చేసి, కౌలు రైతులను గ్రూప్‌లుగా ఏర్పాటు చేసి బ్యాంక్ నుంచి పంట రుణం ఇప్పించేందుకు కృషి చేయాలని తెలిపారు. పీఎం కిసాన్ పథకం ఈకేవైసీ పెండింగ్ రైతులకు ఈకేవైసీ త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అనంతరం రైతులకు పీఎండీఎస్ విత్తనాల కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి షేక్ సుగుణా బేగం, ఎంపీటీసీ జి.సుభాషిణి, ఏఈవో ఎల్.ఎలీషా, పంచాయతీ కార్యదర్శి జానీ బాషా, గ్రామ వ్యవసాయ సహాయకులు పి.అశోక్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది వి.తిరుపతిరావు, రోషిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దస్తావేజు లేఖర్ల పెన్ డౌన్

విశాలాంధ్ర-గురజాల : రాష్ట్ర ప్రభుత్వం నూతన రిజిస్ట్రేషన్ విధానం ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో పట్టణంలోని దస్తావేజు లేఖర్లు నల్లబ్యాడ్జీలు ధరించి పెన్ డౌన్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద నూతనంగా ప్రవేశపెట్టనున్న కార్డ్ ప్రైమ్ 2.0 సాఫ్ట్‌వేర్ విధానాన్ని నిరసిస్తూ పాత విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దస్తావేజు లేఖర్లు, స్టాంప్ వెండర్లు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో లేఅవుట్లను పరిశీలించాలి: కలెక్టర్

విశాలాంధ్ర-నరసరావుపేట : మండల ప్రత్యేక అధికారులు ప్రతి బుధవారం మండలంలో పర్యటించినపుడు విధిగా పురోగతిలో లేని లేఅవుట్ల విషయములో శ్రద్ధ కనపరచి పురోగతిలోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ శివశంకర్ ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని ఎస్ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్సు హాలు నుంచి మండల ప్రత్యేక అధికారులు, మండల అధికారులతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. తొలుత గృహనిర్మాణ శాఖపై సమీక్షిస్తూ స్టేజ్ కన్వర్షన్ పురోగతిలోకి ఎంతవరకూ వచ్చినది వివరాలు సేకరించారు. మండలాల వారీగా సమీక్షించారు. గృహ నిర్మాణాలు వేగవంతం చేయడానికి లబ్దిదారులలో ప్రేరణ కల్పించాలన్నారు. మాజిక్ సోక్ పిట్స్‌పై తీర్మానాలు చేసారని అన్నారు. లే-అవుట్‌ల వద్ద ఆర్చ్‌ల నిర్మాణానికి ఎస్టిమేషన్‌లు పూర్తి చేసి ఆర్చ్‌లను నిర్మించాలని తెలిపారు. వెలుగు పథకం ద్వారా లబ్దిదారులకు బ్యాంకుల నుంచి లోన్లు ఇప్పించాలన్నారు. అవసరమైన చోట నీటి ట్యాంక్‌ల ద్వారా నీరు అందించి పనులు పూర్తి చేయాలన్నారు. లే-అవుట్‌ల వద్ద ఆర్చ్‌ల నిర్మాణంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అడిగి తెలుసుకొన్నారు. అనంతరం వ్యవసాయ శాఖపై మాట్లాడుతూ సీసీఆర్ కార్డులు విషయంలో మన జిల్లా ముందు ఉన్నదని, అయితే కౌలుదారులకు బ్యాంక్ రుణాలు సకాలంలో అందేలా చూడాలన్నారు. అవసరమైతే మండల స్థాయిలో బ్యాంకర్లతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. రూ.10 వేల విలువ చేసే ప్రీ-మాన్సూన్ డ్రై కిట్‌లను ఎస్సీలకు ఎంత మంది అందించారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. జగనన్న పాల వెల్లువ విషయంలో వలంటీర్లు క్షేత్రస్థాయిలో 20 మండలాల్లో సమగ్ర సర్వే నిర్వ హించి 100 శాతం జీవాల వివరాలు ఆదివారం నాటికి పూర్తి చేయాలన్నారు. స్వామిత్వ కార్యక్ర మంలో 20 పనులుకు గాను 13 పనులు పూర్తి అయ్యాయని, మరో 7 పురోగతిలో ఉన్నాయన్నారు. పూర్తి చేసిన వైఎస్సార్ హెల్త్ క్లీనిక్‌లు, మౌలిక వసతులు కల్పించిన గ్రామ సచివాలయాలను త్వరితగతిన అందుబాటులోకి వచ్చేలా చూడాలన్నారు. పూర్తి అయిన రైతు భరోసా కేంద్రాలను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం ఎంజీఎన్ఆర్ ఈజీఎస్ పనులు, జగనన్నకు చెబుదాం, గ్రాస్ ఎన్రోల్మెంట్ ప్రక్రియపై తగు సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్, జిల్లా రెవిన్యూ అధికారి వినాయకం తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో అరాచక పాలన: ప్రత్తిపాటి

విశాలాంధ్ర-చిలకలూరిపేట : సీఎం జగన్ పాలనలో రాష్ట్రంలో పోలీస్, అరెస్టుల రాజ్యం నడుస్తోందని మాజీ మంత్రి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు ధ్వజమెత్తారు. సీఎం జగన్ అరాచకం.. బ్రిటీష్ రోజుల కంటే దారుణంగా ఉందని.. ఇలాంటివారికి ప్రజాస్వామ్యంలో చోటులేదని ప్రత్తిపాటి అన్నారు. సీఎం జగన్‌కు రాజ్యాంగం అంటే కనీసం గౌరవం లేదని... పౌరహక్కులను పీడించుకుతింటున్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. వైసీపీ ప్రభుత్వాన్ని ప్రశ్నించినా, విపక్షాలు ఏమైనా నిరసనల ప్రదర్శనలకు పిలుపునిచ్చినా మహాపాపమన్నట్లు-పోలీసులు ప్రతిపక్ష నేతల ఇళ్ల తలుపులు తడుతున్నారని.. గృహనిర్బంధాలు, అరెస్టులతో విరుచుకుపడుతున్నారని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల ధన, మాన, ప్రాణాలకు రక్షణగా ఉండాల్సిన డీజీపీ ముఖ్యమంత్రిని మించిన నియంతలా ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని మండిపడ్డారు. చిలకలూరిపేటలోని క్యాంపు కార్యాలయంలో బుధవారం జరిగిన మీడియా సమావేశంలో ప్రత్తిపాటి ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇసుక సత్యాగ్రహంలో భాగంగా విజయవాడ డీఎంజీ కార్యాలయం వద్ద నిరసనకు వెళ్లకుండా టీడీపీ నేతలను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. నాలుగేళ్లుగా రాష్ట్రంలో ఇసుక మాఫియా చెలరేగిపోతున్నా కనీసం ఫిర్యాదు చేయడానికి కూడా అవకాశం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. జేపీ సంస్థ ముసుగులో అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణా చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ నేతలను గృహనిర్బంధించడం అత్యంత దుర్మార్గమన్నారు. యుద్ధానికి వచ్చినట్లుగా టీడీపీ నేతల ఇళ్లను ముట్టడించి నిర్బంధిస్తున్నారని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణాను నియంత్రించకపోతే పోరాటం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

మార్కెట్ షాపుల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

విశాలాంధ్ర-వినుకొండ: స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని ఎన్ఎస్పి స్థలంలో వై.ఎస్.ఆర్ కూరగాయల మార్కెట్ ఏర్పాటుకు భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు బుధవారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభకు మున్సిపల్ కమిషనర్ డి.వెంకయ్య అధ్యక్షత వహించగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా శివయ్య స్తూపం సెంటర్‌లో పలు ఇబ్బందులతో మార్కెట్లో వ్యాపారాలు నిర్వహిస్తున్న. వ్యాపారులకు సౌకర్యం కలిగే విధంగా ట్రాఫిక్ సమస్య పరిష్కరించే దిశగా కూరగాయల మార్కెట్‌ను ఎన్నెస్పీ స్థలంలోకి తరలించడం జరుగుతుందన్నారు. రైతు బజారు, వంద పడకల ఆసుపత్రి, ప్రభుత్వ బాలికల పాఠశాల ఇలా పలు నిర్మాణాలు చేపడుతున్నామన్నారు. నాలుగేళ్లుగా పట్టణంలో పలు అభివృద్ధి పనులు జరుగుతుంటే ప్రతిపక్ష నేత జీవి ఆంజనేయులు ఓర్చుకోలేక తన అనుచరులతో కోర్టులో కేసులు వేయిస్తూ అడ్డంకులు సృష్టిస్తున్నాడని ఆరోపణలు చేశారు. టీడీపీ హయాంలో పట్టణ త్రాగునీటి పథకానికి 159 కోట్లు వచ్చాయని చెబుతున్న జీవి కనీసం త్రాగునీటి సింగర చెరువును కూడా మరమ్మతు చేయించలేకపోయాడని ఎమ్మెల్యే విమర్శించారు. తాను ఎమ్మెల్యేగా గెలవగానే. కేవలం నాలుగు మాసాల్లోనే. చేపల చెరువులతో ఆక్రమణలకు గురైన మంచినీటి సింగర చెరువును 250 ఎకరాలుగా విస్తీర్ణపరిచి కేవలం 60 లక్షల రూపాయలతో చెరువు పనులు పూర్తిస్థాయిలో చేపట్టి ప్రతిరోజు పట్టణ ప్రజలకు త్రాగునీరు సరఫరా చేస్తున్నామని అన్నారు. ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి రాజకీయాల్లోకి వచ్చాను గాని మరొకటి కాదన్నారు. తాను చేస్తున్న అభివృద్ధిని ఎవరు ఆపలేరన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ డాక్టర్ దస్తగిరి షకీలా. వైస్ చైర్మన్. టీ రాజేష్ కన్నా. మున్సిపల్ కమిషనర్. డి. వెంకయ్య. ప్రజా ప్రతినిధులు. వ్యాపారవర్గాలు.. కూరగాయల మార్కెట్ వ్యాపారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ముప్పాళ్లలో కలెక్టర్ ఆకస్మిక పర్యటన

విశాలాంధ్ర-ఈపూరు : మండలంలోని ముప్పాళ్ళ గ్రామంలో పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివ శంకర్ ఆకస్మికంగా పర్యటించారు. అనంతరం గ్రామంలోని సచివాలయంలో అకస్మికంగా తనిఖీ చేశారు. ప్రత్యేక సారాంశ సవరణ-2024లో భాగంగా స్పెషల్ ఆఫీసర్స్ డే కార్యక్రమాన్ని మండలంలోని ముప్పాళ్ళ గ్రామంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా కలెక్టర్ సచివాలయం సిబ్బందికి ప్రత్యేక సారాంశ సవరణ 2024పై పలు సూచనలు, సలహాలు చేశారు. కొత్తగా నమోదు చేసిన ఓటర్ల జాబితాలను, మార్పులు, తొలగింపులను పరిశీలించారు. 2023 జనవరి 6వ తేదీ నుంచి ఎలక్టోరల్ రోల్స్ పరిశీలన, ఓట్ల జాబితాలో మార్పులు చేర్పులు, పునరావతమైన ఓట్ల తొలగింపు వంటివి క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలు సేకరించారు. బూత్ లెవెల్ ఆఫీసర్ నిర్వహించిన ఫారం 6, 7లను పరిశీలించారు. అదేవిధంగా బీఎల్ఓలతో కలిసి గ్రామంలో ఇంటింటికి వెళ్లి ఓటర్ల గురించి గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ఆయనతో పాటు మండల ప్రత్యేక అధికారి వరలక్ష్మి, ఎంపీడీవో రంగనాయకులు, ఈఓపీఆర్‌డీ వెంకటేశ్వర్లు, ఏఈ శ్రీలత, ఏఈఓ అప్పారావు, పంచాయతీ కార్యదర్శి హైమావతి, వీఆర్వో, బీఎల్వోలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా రక్షా బంధన్ వేడుకలు

విశాలాంధ్ర-వినుకొండ: స్థానిక గీతాంజలి స్కూల్స్‌లో రక్షా బంధన్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాలరకు బాలికలు రాఖీలు కట్టి తమ సంతోషాన్ని పంచుకున్నారు. ప్రిన్సిపాల్ శ్రీమతి తేళ్ళ కృష్ణవేణి మాట్లాడుతూ ప్రతి బాలికకు సోదరుడు ఉండటం అదృష్టమని తల్లిదండ్రులు తర్వాత సోదరుడు తన చెల్లి లేదా అక్కకు కొండంత ధైర్యాన్ని ఇస్తూ అణు క్షణం వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటాడని కొనియాడారు. సోదరుడు లేని బాలికలు అధైర్యపడకుండా అందరిని సొంత సోదరునిగా భావించాలని అలాగే ప్రతి బాలుడు తమ తోటి విద్యార్థినీలను సొంత సోదరీమణులుగా భావించి వారికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కరస్పాండంట్ శ్రీ వై.యల్ కిషోర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ప్రత్యేకాధికారి

విశాలాంధ్ర-దుర్గి : మండల పరిధిలోని ఓబులేశునిపల్లె హైస్కూల్, ధర్మవరంలోని అప్పర్ ప్రైమరీ స్కూల్‌లను బుధవారం స్పెషల్ ఆఫీసర్ సంజీవరావు, ఎంపీడీఓ సమతావాణి సంబంధిత మండల స్థాయి అధికారులు బృందంగా సందర్శించి మధ్యాహ్నం బోజన్నాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసి సంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో సమావేశమై విద్యార్థుల ప్రగతిపై సమీక్షించారు. విద్యార్థుల హాజరు పట్టీలను చూసి హాజరు శాతాన్ని పెంచాలన్నారు. విద్యార్థులకు ప్రభుత్వం అందించిన కిట్లను, యూనిఫామ్, బ్యాగ్, బూట్లు అందరికీ అందినవా? ఇంకా ఎవరికైనా అందాలా? అని అడిగి తెలుసుకున్నారు.

ప్రజలను రెచ్చగొట్టి వివాదాలకు పురిగొలిపితే చర్యలు

విశాలాంధ్ర-మాచర్ల : సమస్యాత్మక గ్రామాలలో ప్రజలను రెచ్చగొట్టి వివాదాలకు పురిగొలిపితే వారిపై చర్యలు కఠినంగా ఉంటాయని రూరల్ సీఐ షేక్ సమీముల్లా హెచ్చరించారు. మంగళవారం వెల్దుర్తి మండలంలోని గొట్టిపాళ్ళ గ్రామంలో రెండు వర్గాల మధ్య జరిగిన ఘర్షణపై ఆయన తీవ్రంగా స్పందించారు. సీఐ సమీముల్లా మాట్లాడుతూ గొట్టిపాళ్ళ గ్రామంలో జరిగిన గ్రామ దేవత ఉత్సవ ఊరేగింపులో పలువురు టీడీపీ కార్యకర్తలు, వైసీపీ వర్గీయుల ఇండ్లపై పసుపు చల్లారని, తమ ఇండ్లపై ఎందుకు పసుపు చల్లుతున్నారంటూ వైసీపీ కార్యకర్తలు నిలదీసిన క్రమంలో ఒక్కసారిగా ఇరు వర్గాలు పరస్పరదాడులకు దిగటం జరిగిందన్నారు. ఘటనపై సమాచారం అందిన వెంటనే పోలీస్ గ్రామానికి చేరుకుని పరిస్థితిని అదుపులోనికి తెచ్చామన్నారు. పార్టీలరహితంగా ఇరువర్గాలపై కేసులు నమోదు చేశామని, గాయపడిన క్షతగాత్రులను మెరుగైన వైద్యం కోసం జిల్లా వైద్యశాలకు పంపినట్టు ఆయన పేర్కొన్నారు. వివాద ఘటనపై అసత్య ప్రచారాలు చేయవద్దని, చట్టం ముందు అందరూ సమానమేనని, పోలీసులు ఒక వర్గానికి కొమ్ము కాయవలసిన అవసరం లేదన్నారు. గ్రామంలో ప్రత్యేక క్యాంపు నిర్వహించి ఇరు వర్గాలకు కౌన్సిలింగ్ ఇవ్వనున్నట్టు ఆయన తెలిపారు. సమావేశంలో వెల్దుర్తి, వీపీ సౌత్ ఎస్సైలు శ్రీహరి, అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

ఏఎంజీ పాఠశాలకు రాష్ట్ర స్థాయి క్రీడా ప్రతిభ అవార్డు

విశాలాంధ్ర-చిలకలూరిపేట : జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం క్రీడా ప్రతిభ అవార్డులకు ఎంపిక చేశారు. గత విద్యా సంవత్సరం 2022-2 సర్కిల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీలలో అత్యధిక పథకాలు సాధించిన మొదటి ఐదు స్థానాలు నిలిచిన పాఠశాలలకు అవార్డులు ఎంపిక చేయడం జరిగినది. ఈ పోటీలలో చిలకలూరిపేటకు చెందిన ఏఎంజీ పాఠశాల 496 పాయింట్లు సాధించి రాష్ట్రస్థాయిలో మూడో స్థానంలోనూ, పల్నాడు జిల్లాలో మొదటి స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా నరసరావుపేట పట్టణంలో గల టౌన్ హాల్లో జరిగిన స్కూల్ స్పోర్ట్స్ ఎక్సలెన్స్ అవార్డు కార్యక్రమంలో పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి, ఎమ్మెల్సీ లక్ష్మణరావు, డీఈవో శామ్యూల్, డిప్యూటీ డీఈఓ వేణుగోపాలరావు చేతుల మీదుగా ఏఎంజీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కె.కృపానందం, వ్యాయామ ఉపాధ్యాయులు కె.రాజు, రాజేష్‌లు అవార్డులు అందుకోవడం జరిగినది. వీరిని ఏఎంజీ ఇండియా ఇంటర్నేషనల్ డైరెక్టర్ అరుణ్ కుమార్ మహంతి, సీఏవో మాశిలా మణి, సర్కిల్ గేమ్స్ కార్యదర్శి కె.కోటేశ్వరరావు, వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం అభినందించారు.

మిర్చి నారు కట్టలతో రైతుల నిరసన

విశాలాంధ్ర-బొల్లాపల్లి : మిర్చి పొలాలకు విద్యుత్ కనెక్షన్ ఇచ్చే విషయంలో విద్యుత్ సిబ్బంది దురుసుగా మాట్లాడటంతో ఆగ్రహం వ్యక్తం చేసిన రైతులు మిర్చి నారు కట్టలతో విద్యుత్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేసిన సంఘటన బొల్లాపల్లి మండలం గుట్లపల్లి గ్రామంలో జరిగింది. గ్రామంలోని రైతులు మిర్చి పొలాలకు నాట్లు వేస్తుండగా గత మూడు రోజుల నుంచి సదురు పొలాలకు త్రీఫేస్ విద్యుత్తు సరఫరా ఆగిపోవడంతో పునరుద్ధరించాల్సిందిగా రైతులు విద్యుత్ సిబ్బందిని అడగడంతో వారు దురుసుగా ప్రవర్తించడంతో ఆగ్రహించిన రైతులు మిర్చి నారుమడి కట్టలను పెద్ద మొత్తంలో తీసుకువచ్చి విద్యుత్ కార్యాలయం వద్ద కుప్పలుగా పోశారు. తమ పొలాలకు విద్యుత్ కనెక్షన్ ఇవ్వడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ సిబ్బంది వెటకారంగా మాట్లాడడంతో రైతులు విద్యుత్తు అధికారికి ఈ విషయమై ఫోన్ చేసినప్పటికీ ఆయన కూడా స్పందించకపోవడంతో విధి లేక రైతులు పెద్ద మొత్తంలో భీష్మించుకొని కూర్చున్నారు. సాయంత్రం వరకు ఆందోళన కొనసాగుతున్నా విద్యుత్ అధికారులు స్పందించకపోవడం విశేషం. విద్యుత్ శాఖ నిలువెత్తు నిర్లక్ష్యానికి నిరసనగా మారింది.

ప్రకృతి సేద్యం పొలాలను సందర్శించిన ఐజీజీఆర్ఏఎల్ సభ్యులు

విశాలాంధ్ర-నరసరావుపేట : జిల్లాలోని ప్రకృతి వ్యవసాయ విధానాలు పాటిస్తూ రైతులు లాభసాటి పొందుతున్న వ్యవసాయ భూములను రైతు సాధికార సంస్థ, ఇండో జర్మన్ గ్లోబల్ అకాడమీ ఫర్ రీసెర్చ్ అండ్ లెర్నింగ్ సభ్యులు సందర్శించారు. పల్నాడు జిల్లాలోని నరసరావుపేట మండలంలోని దొండపాడు, పిడుగురాళ్ల మండలంలోని గుత్తికొండ, నకరికల్లు మండలంలోని నకరికల్లు గ్రామాల్లోని ఏటీఎం, ఏ గ్రేడ్, వరి పంటలో మీ రాబిమోడల్, న్యుట్రి గార్డెన్స్ పలు విధానంలో పండిస్తున్నటువంటి వరి, మిర్చి, పత్తి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఐజీజీఆర్ఏఎల్ సభ్యులు మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో ఆయా గ్రామాల్లోని ప్రకృతి వ్యవసాయ విధానాలను పాటిస్తూ పంటలను పండించడం వల్ల ఆరోగ్యకరమైన ఉత్పత్తులను అందించే దిశగా ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పనిచేస్తున్నారని అన్నారు. అదేవిధంగా పల్నాడు జిల్లాలో ప్రకృతి వ్యవసాయం ప్రగతి పదంలో నడిపిస్తున్న ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కె.అమల కుమారికి అభినందనలు తెలియజేశారు. రీజనల్ కోఆర్డినేటర్ వెంకట్రావు మాట్లాడుతూ ప్రధాన పంటతో పాటు ప్రత్తి, మిరప పొలాల్లో అంతర పంటలుగా క్యారెట్, బీట్రూట్, ముల్లంగి, కంది, దోస, ఉల్లి, బీర, బెండ, చిక్కుడు, టమాటా పలు పంటలను సాగు చేయటం వలన రైతుకు సంవత్సరం పొడవునా ఆదాయము, ఆరోగ్యకరమైన ఉత్పత్తులను అందించడం జరుగుతుందని అన్నారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతుల అనుభవాలను అకాడమీ సభ్యులు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గుల్జార్ కన్సల్టెంట్ నాలెడ్జ్ అండ్ లెర్నింగ్ నేషనల్ రిసోర్స్ పర్సన్ ఎన్ఐఆర్‌డీ ట్రైనర్ ఫర్ నీతీ ఆయోగ్, రైతు సాధికార సంస్థ రీజనల్ కో ఆర్డినేటర్ ఎన్.వెంకట్రావు, ఆర్‌వైఎస్ఎస్ కమ్యూనికేషన్ టీమ్ మెంబర్ పి.శాలిని, పల్నాడు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కె.అమల కుమారి పాల్గొన్నారు.

చంద్రబాబుకు రాఖీ కట్టిన ముంతాజ్

విశాలాంధ్ర-పెదకూరపాడు : టీడీపీ జాతీయ అధ్య క్షులు, మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడుకి పల్నాడు జిల్లా టీడీపీ కార్య నిర్వహణ కార్యదర్శి షేక్ ముంతాజ్ రాఖీ కట్టి సోదర భావాన్ని పంచుకున్నారు. టీడీపీ తలపెట్టిన మహాశక్తి రక్షాబంధన్ కార్యక్రమంలో భాగంగా ఆమె రాఖీ కట్టారు. బుధవారం మంగళగిరి టీడీపీ జాతీయ కార్యాలయంలో చంద్రబాబును కలిసి రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. అనంతరం స్వీట్ తినిపించి వారి ఆశీర్వాదాలు పొందారు.

స్వామి వారికి వెండి గిన్నెలు అందజేత

విశాలాంధ్ర-అమరావతి : అమరావతిలో కొలువుతీరి ఉన్న శ్రీ బాల చాముండిక సమేత అమరేశ్వర స్వామి వార్ల కళ్యాణము నిమిత్తము కావలసిన 982 గ్రాములు కలిగిన వెండి గిన్నెలను అమరావతి గ్రామానికి చెందిన పారేపల్లి రాధాకృష్ణ దంపతులు స్వామివారి సన్నిధిలో ఆలయ కార్యనిర్వహణ అధికారి గోపికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ముస్లిం కమ్యూనిటీ హాలు పనుల పరిశీలన

విశాలాంధ్ర-అమరావతి : మండలంలోని లేమల్లె గ్రామంలో డీఎంఎఫ్ నిధులతో నూతనంగా నిర్మిస్తున్న ముస్లిం కమ్యూనిటీ హాల్ పనులను బుధవారం స్థానిక శాసనసభ్యులు నంబూరు శంకరరావు పరిశీలించారు. ఆయన వెంట అధికారులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రెండో రోజు స్వామి కల్యాణ కార్యక్రమాలు

విశాలాంధ్ర-వినుకొండ: శ్రీనివాస్ నగర్‌లో వేంచేసి ఉన్న అలివేలుమంగా పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ 37 వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని జరుగుతున్న బ్రహ్మోత్సవాల వేడుకల్లో భాగంగా బుదవారం రెండవ రోజు స్వామి కళ్యాణ పూజా కార్యక్రమాలు జరిగాయి. ఆలయ కమిటీ అధ్యక్షులు రెడ్డి బంగారయ్య. సెక్రటరీ అచ్యుత కృష్ణ సుబ్బారావు. కోశాధికారి కళ్ళ రామకోటేశ్వర రావు సమక్షంలో జరిగిన ఈ ప్రత్యేక పూజా కార్యక్రమాలకు శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కమిటీ సభ్యులు ఆయనను పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఆయన స్వామి వారి కల్యాణంలో పలుపంచుకొని నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో పాటుగా సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు చేసిన ఆయన అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అన్నదానంలో పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర-శావల్యాపురం : ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంపై గ్రామాలలోని ప్రజలంతా అవగాహన కలిగి ఉండాలని తహశీల్దార్ షేక్ జాన్ సైదులు అన్నారు. పౌరహక్కుల పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని కనమర్లపూడి గ్రామంలో ప్రజలకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంపై బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం సమాజంలో ఎస్సీ, ఎస్టీలకు కల్పించిన హక్కులను స్వేచ్ఛగా వినియోగించుకోవాలని, దళితుల పట్ల వివక్షతను చూపించడం, దళితులను కులం పేరుతో దూషించడం వంటివి నిరోధించేందుకు భారత రాజ్యాంగం 1989లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్టును ప్రవేశపెట్టిందని, దళితులు ఎవ్వరైనా వివక్షతకు గురైతే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. డిప్యూటీ తహశీల్దార్ వేముల వెంకట నాగరాజు మాట్లాడుతూ విద్యతోనే సమాజంలోని అంటరానితనం, దురాచారాలను రూపుమాపడం సాధ్యమవుతుందని, ఎస్సీ, ఎస్టీలలో అక్షరాస్యత శాతాన్ని పెంచుకోవాలన్నారు. సర్పంచ్ తన్నీరు భారతి, ఎంపీటీసీ మరియమ్మ, డీటీ నాసరయ్య, వీఆర్వో మంగయ్య, పంచాయతీ కార్యదర్శి రవీంద్ర పాల్గొన్నారు.

ప్రజలకు చేరువలో ఆధునిక వైద్య సేవలు

విశాలాంధ్ర-శావల్యాపురం : గ్రామీణ ప్రాంతాలలోని పేద ప్రజలకు అన్ని రకాల వైద్యసేవలను అత్యంత చేరువ చేసేందుకు ప్రభుత్వం చేపట్టిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని డీఎంహెచ్ఓ జి.శోభారాణి అన్నారు. మండలంలోని కొత్తలూరు పంచాయతీ పరిధిలోని తుమ్మలకుంట గ్రామంలో జరుగుతున్న ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ఆమె బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రజలకందిస్తున్న వైద్యసేవలు, వైద్యపరీక్షలు, రికార్డులు, ఓపీలు, ఉచిత మందులు, ఆన్‌లైన్ నమోదు తదితర అంశాలను పరిశీలించారు. డీఎంహెచ్ఓ మాట్లాడుతూ ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంపై ప్రజలకు ముందస్తు అవగాహన కల్పించి మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఓపీల సంఖ్యను పెంచాలని, రోగులకందించిన వైద్యసేవలను వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, కార్యక్రమానికి వచ్చిన రోగులకు అన్ని రకాల మౌళిక వసతులను అందుబాటులో ఉంచాలని సిబ్బందికి సూచించారు. జిల్లా హెల్త్ సూపర్‌వైజర్ శ్రీధర్ రెడ్డి, పీహెచ్‌సీ వైద్యాధికారి రాధాకృష్ణన్, ఎంఎల్‌హెచ్‌పీ పృధ్వీరాణి, ఏఎన్ఎం ఆదిలక్ష్మి, 104 డీఈవో సిద్దా, పైలెట్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గురజాల గారి కోర్టులో

O.S 61/2020

బిట్వీన్ :
గజపల్లి లక్షమ్మ - వాది
మరియు
షేక్ నాగుల్ మీర - ప్రతివాది

ప్రతివాది అడ్రస్సు: షేక్ నాగుల్ మీర, తండ్రి అబ్దుల్, ముస్లిం, 48 సంవత్సరాలు, వ్యాపారం, R/o. కేశాను పల్లి గ్రామము, దాచేపల్లి మండలం, గుంటూరు-జిల్లా, (ప్రస్తుతం పల్నాడు జిల్లా).

పై దావానందు ప్రతివాది ది. 5-9-2023న ఉదయం 10:30 గంటలకు స్వయము గాను లేదా అడ్వకేట్ ద్వారా గాని శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై తన ఆక్షేపణలను తెలియజేయగలరు. అట్లు ప్రతివాది తన ఆక్షేపణలను శ్రీ కోర్టు వారికి తెలియజేయని యెడల తన పరోక్షమందు పై దావాను తీర్మానించెదరని తెలియజేయడమైనది.

వాయిదా తేది. 5-9-2023.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

జక్కా చెన్నకేశవరావు,
వాది తరపు న్యాయవాది
గురజాల పట్టణం, సెల్: 9885134858.

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL
D.No.31-31-21, SRI SAI BABA STREET, DABAGARDENS, VISAKHAPATNAM.

O.A. No. 263 / 2021

Between:
State Bank of India,Kalamandir Centre Branch, Chilakaluripet-522 616, Rep by its Chief Manager/ Authorized Officer. ...APPLICANT
AND
M/s. RNR Tobaccos, rep. by its Proprietor & Another. ...DEFENDANTS

To:
D-1:M/s. RNR Tobaccos, rep. by its Proprietor -Sri Ramachandrula Nageswara Rao, S/o. Rama Murthy,R/o.Dr.No.3-11, 7th Line, Pandaripuram, Chilakaluripet Post&(Md),Guntur Dt.,-522 616.
D-2:Sri Ramachandrula Nageswara Rao, S/o. Rama Murthy, R/o.Dr.No.3-11, 7th Line, Pandaripuram, Chilakaluripet Post & Mandal, Guntur Dist., - 522 616.

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

WHEREAS the applicant has instituted an application U/S 19 of the Recovery of Debts due to Banks and Financial Institutions Act. 1993 against you for the recovery of some mentioned therein together with current and future interest and other reliefs. You are here by summoned to appear and file return statement before this tribunal at 10.30am or at such time immediately thereafter according to the convenience of Tribunal on 18-09-2023 to answer the claim. If you intend to file any documents, you may file the same with a list along with the written statement. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader/Advocate duly instructed. Take notice that, in default of, your appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.

REGISTRAR, DEBTS RECOVERY TRIBUNAL, VISAKHAPATNAM

దస్తావేజు లేఖర్ల నిరసన

విశాలాంధ్ర-పర్చూరు: ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన కార్డు ప్రైమ్ 2.0 వలన ప్రజలకు ప్రయోజనం చేకూరదని పర్చూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలోని దస్తావేజు లేఖర్లు బుధవారం పెన్‌డౌన్ కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వ విధానాలు ప్రజలకు నష్టాన్ని కల్గిస్తాయని, కార్డు ప్రైమ్‌ను విరమించుకోవాలని లేఖర్లు నినాదాలు చేశారు. రాష్ట్ర దస్తావేజు లేఖర్ల సంక్షేమ సంఘం పిలుపు మేరకు బుధవారం, గురువారం పర్చూరు దస్తావేజు లేఖర్ల సంక్షేమ సంఘం ప్రతినిధులు విధులు నిర్వహించబోమని తెలిపారు. ప్రజలు సహకరించాలని వారు కోరారు. కార్యక్రమంలో లేఖర్లు కాల్వ సత్యనారాయణ, ఆదిపూడి మోహనకృష్ణ, తులసి శ్రీనివాసరావు, సంఘం ప్రతినిధులు రంగిశెట్టి రవికుమార్, కారంపూడి సందీప్ తేజ, యర్రం శ్రీనివాసరావు, ఉప్పు నాగేశ్వరరావు, పరిటాల రాజేష్ ఉన్నారు.

ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

విశాలాంధ్ర - బల్లికురవ : రాఖీ పౌర్ణమి పర్వదిన వేడుకలు బుధ వారం మండలంలో ఘనంగా జరిగాయి. చిన్న పెద్ద తేడా లేకుండా ఆడపిల్లలు వారి అన్నదమ్ములకు రాఖీ కట్టి వారి అభిమానాన్ని చాటుకున్నారు. సోదర భావానికి ప్రతీకగా నిలిచే ఈ పర్వదినాన్ని ఆడపిల్లలు తమ అన్నదమ్ముల అనుబంధానికి ప్రతీకగా నిలిచే ప్రతి ఒక్కరూ ఈ పర్వదిన వేడుకల్లో పాలుపంచుకొని సోదర అనుభూతిని పొందారు. ప్రత్యేకించి పాఠశాల, కాలేజీ విద్యార్థులు రాఖీని చేతబట్టి సోదర భావానికి జై కొట్టారు. రక్తసంబంధంతో సంబంధం లేకుండా అనేకమంది మహిళలు మగవారికి రాఖీలు కట్టి వారి సోదర సోదరీ భావాన్ని చాటుకున్నారు.

విశాలాంధ్ర - యద్దనపూడి : రాఖీ పౌర్ణమి పర్వదిన వేడుకలు మండలంలో అన్ని గ్రామాలలో ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఆడపిల్లలు వారి అన్నదమ్ములకు రాఖీ కట్టి వారి సోదర ప్రేమను చాటుకునీ,సోదర భావానికి ప్రతీకగా నిలిచారు. ప్రతి ఒక్కరూ ఈ పర్వదిన వేడుకల్లో పాలుపంచుకొని సోదర అనుభూతిని పొందారు.

నేడు సంఘీభావ పాదయాత్ర

విశాలాంధ్ర - చీరాల రూరల్ : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర 200 రోజులు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా చీరాల నియోజకవర్గంలో 31వ తేదీ గురువారం సాయంత్రం 4 గంటలకు చీరాలలో ఉన్న ఐ.ఎల్.టీ.డి కంపెనీ నుండి చీరాల గడియారం స్తంభం సెంటర్ వరకు సంఘీభావ పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు చీరాల నియోజక వర్గ తెదేపా ఇంఛార్జి ఎంఎం కొండయ్య తెలిపారు. ఈ సంఘీభావ పాదయాత్రలో నియోజకవర్గంలోని తెదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, మహిళలు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు.

పంటలు ఈ క్రాఫ్ చేయించుకోవాలి

విశాలాంధ్ర - యద్దనపూడి : మండలంలోని ప్రతి రైతు తాము సాగు చేసే పంటలను వివరాలను ఈ క్రాప్‌లో నమోదు చేయించుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి చల్లగుండ్ల ఆదినారాయణ సూచించారు. మండలంలోని పూనూరు, గన్నవరం గ్రామాల్లో ఆయన పర్యటించి క్షేత్రస్థాయిలో పంటల సాగు నమోదును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు భరోసా ,సున్న వడ్డీ, పంట నష్టపరిహారం, ఉచిత పంట బీమా ప్రయోజనాలను పొందాలంటే సాగుచేసిన పంటలను ఆర్బీకే సిబ్బందిని కలిసి వివరాలను నమోదు చేయించుకోవాలన్నారు. వీఆర్వో సర్వేయర్,ఆర్‌బికే సిబ్బంది జాయింట్ ఆజమాయిషీగా క్షేత్రస్థాయిలో పంట పరిశీలన చేసి క్రాప్‌లో నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్బీకే సిబ్బంది స్థానిక రైతులు వీఆర్వోలు పాల్గొన్నారు.

వాలంటీర్‌కు ఎలక్ట్రికల్ డివైస్ బహూకరణ

విశాలాంధ్ర - చీరాల : తోటవారిపాలెం సచి వాలయం2 పరిధిలోని వాలంటీర్‌గా విధులు నిర్వహిస్తున్న హేమలత కు ప్రజావేదిక ఆధ్వ ర్యంలో ఎలక్ట్రికల్ డివైస్ ను ప్రజావేదిక నాయకులు బహుకరించారు.ఈ కార్యక్రమంలో గుమ్మడి ఏసురత్నం మాట్లాడుతూ వాలంటీర్ విధులలో భాగంగా ఎలక్ట్రికల్ డివైస్ అత్యవసరం అని గుర్తించి ప్రజావేదిక ఆధ్వర్యంలో హేమాలత కు అందజేయడం జరిగిందన్నారు.చీరాల ప్రజా వేదిక ఆధ్వర్యంలో కొంత కాలంగా ప్రజలకు సేవా కార్యక్రమాలు చేస్తున్నామని గుర్తు చేశారు. నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యేందుకు ప్రజావేదిక కృషి చేస్తుందని, ప్రజా సమస్యలపై ప్రజా వేదిక నిరంతరం పోరాడు తుందన్నారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి, పులిపాటి రవి,శీలం వెంకటేశ్వర్లు, దేవరపల్లి డేవిడ్,లక్ష్మీ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

దస్తావేజు లేఖరుల నిరసన

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : పట్టణంలోని రిజిస్ట్రేషన్ కార్యాలయం ముందు బుధవారం దస్తావేజు లేఖరులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ శాఖ రూపొందించిన ప్రైమ్ కార్డ్ 2.0 పై దస్తావేజు లేఖరులు, స్టాంప్ వెండర్లు పొట్ట కొట్టే విధంగా ఉందని తక్షణం రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. తమ కుటుంబాలు ఆర్థికంగా దెబ్బతినడంతో పాటు, ప్రజల ఆస్తులకు సంబంధించి అభద్రతాభావం ఏర్పడే అవకాశం ఉందని చెప్పారు. ట్రైన్ కార్డు ద్వారా రిజిస్ట్రేషన్ జరిగితే ఆ వృత్తినే జీవనాధారంగా నెట్టుకొస్తున్న వేలాది మంది దస్తావేజు లేఖరులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మా వినతిని మన్నించి తమ జీవనాధారమైన స్టాంప్ రైటింగ్‌కు అనుమతి నివ్వాలని కోరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ బిక్క పోతురాజు, సెక్రెటరీ తమ్ముడి కొండలరావు, ట్రెజరర్ విగ్రహాల సాయి శ్రీనివాసరావు, సభ్యులు మాణిక్యాలరావు, కాకర్ల సాయికృష్ణ, పొన్నూరు శ్రీనివాసరావు, ఉప్పాల పూర్ణ , గండికోట రాజ్ కుమార్, నూనె శ్రీనివాసరావు, కారుమూరి చంద్ర, కామినేని ప్రసాద్, మరుప్రోలు శ్రీనివాస్ రెడ్డి, కె. అశోక్ రెడ్డి, సంతోష్, కాకి రాము, గాదె గోపి, శివారెడ్డి తదితర సభ్యులు పాల్గొన్నారు.

మహేష్‌గౌడ్ కుటుంబానికి పరామర్శ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : బీజేపీ యువమోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహేష్ గౌడ్ మరణ వార్త తెలుసు కుని ఆయన గృహానికి పార్టీ యువమోర్చా రాష్ట్ర అధ్య క్షులు వంశీకృష్ణ, యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బి.కృష్ణ చైతన్యలు బుధవారం మహేష్‌గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మహేష్ కుటుంబ సభ్యులుకు తామ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

పని చేస్తున్నారా... నిద్రిస్తున్నారా?

అధికారులపై కలెక్టర్ ఆగ్రహం

విశాలాంధ్ర - బాపట్ల : పనిచేస్తున్నారా.. నిద్రిస్తున్నారా పక్కా గృహాల నిర్మాణాల్లో పురోగతి ఎక్కడ అంటూ వేమూరు, బల్లికురవ, సంతమాగులూరు, జె.పంగులూరు, చీరాల, అద్దంకి, రేపల్లె మండలాల సచివాలయాల ఇంజనీరింగ్ అసిస్టెంట్లపై ఆగ్రహం వ్యక్తం చేసి షోకాజ్ నోటీసు జారీచేసి తక్షణమే సస్పెండ్ చేయాలని కలెక్టర్ రంజిత్‌బాషా ఆదేశించారు. అభివృద్ధి పనుల పురోగతిపై మండలస్థాయి అధికారులతో బుధవారం స్థానిక కలెక్టరేట్ నుంచి వీక్షణ సమావేశం ద్వారా ఆయన సమీక్ష నిర్వహించారు. రేపల్లె మండలంలో పునాదికి దిగువస్థాయిలో 1,134 పక్కాగృహాల నిర్మాణం పెండింగ్‌లో ఉండడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. మార్టూరులో 815, బాపట్లలో 1,500 ఉండడం ఏమిటని సంబంధిత శాఖ అధికారులు, ఇంజనీర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లను నిలదీశారు. గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమం ద్వారా జిల్లాలో 1,356 పనులు మంజురయ్యాయని రూ.57.22 కోట్లు నిధులు జిల్లాకు వచ్చాయన్నారు. ఇప్పటివరకు 323 పనులు పూర్తికాగా 96 పనులు మొదలుగాక పోవడమేమిటని నిలదీశారు. మిగిలినవి వివిధ దశల్లో ఉండగా నెల రోజుల్లో వాటిని పూర్తి చేయాలని సూచించారు. సామాజిక భద్రత పింఛన్లు జిల్లాకు నూతనంగా 5,150 మంజూరయ్యాయన్నారు. వాటిని లబ్ధిదారులకు పంపిణీ చేసేలా ఎంపీడీవోలు పర్యవేక్షించాలన్నారు. మృతులు, శాశ్వత వలసలు వెళ్లిన వారిని ఓటర్ల జాబితా నుంచి తొలగించే సమయంలో పునఃపరిశీలన చేయాలని తహశీల్దార్లను ఆయన ఆదేశించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలననుసరించి ఫామ్-7 ఉన్న వాటినే తొలగించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ప్రక్రియను జిల్లాలో పర్యవేక్షించడానికి జిల్లా సంయుక్త కలెక్టరు, జిల్లా రెవిన్యూ అధికారిణి, కలెక్ట రేట్ ఏఓను ప్రత్యేక అధికారులుగా నియమించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న డిజిటల్ లైబ్రరీల నిర్మాణాలకు ఒక్కొక్క పంచాయతీలో 5 సెంట్ల భూమి గుర్తించాలని తహశీల్దార్లను ఆదేశించారు. జగనన్న కాలనీలలో వెసులుబాటు ఉన్న పక్కా గృహాలకు ఇంకుడు గుంతలు నిర్మించాలని తెలిపారు. ఇప్పటికే 2,900 ఇంకుడు గుంతలు మంజూరయ్యాయని, 1,300 ఇంకుడు గుంతలు నిర్మాణం జరుగుతుండగా మిగిలిన 1600లకు పంచాయితీలలో అనుమతులు తీసుకోవాల న్నారు. ఉపాధిహామి పథకం కింద 6,249 పక్కాగృహాల అనుబంధంగా వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించాలన్నారు. పక్కా గృహాల నిర్మాణాలలో అలసత్వం వహించరాదన్నారు. జగనన్న కాలనీలలో భూమి చదును, అభివృద్ధి పనులు 10 రోజుల్లో పూర్తి చేయాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టరు సిహెచ్.శ్రీధర్, డి.ఆర్.ఓ కె.లక్ష్మీశివజ్యోతి, గృహనిర్మాణ శాఖ అధికారి ప్రసాద్, సీపీవో జి.భరత్, డీఆర్డీఏ పీడీ బి.అర్జున్ రావు, పి.ఆర్.ఎస్.ఇ హరేరామకృష్ణ, ఆర్.డి.ఓలు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఎస్పీకి సమస్యల స్వాగతం

నేడు ఎస్పీ వకుల్ జిందాల్ పర్యటన

విశాలాంధ్ర - రేపల్లె : సబ్ డివిజన్ కేంద్రంగా రేపల్లె ఆవిర్భవించిన తరువాత పోలీసుల సేవలు ప్రజలకు ఆ స్థాయిలో అందటం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఎక్కడ ఏం జరిగినా రికార్డు చేసి సమాచారాన్ని అందివ్వగలిగే నిఘా నేత్రాల ఏర్పాటులో పోలీసులు చొరవ చూపకపోవటం సాంకేతిక పరిజ్ఞానానికి తిలోదకాలు ఇవ్వడమేనని ప్రజలు అంటున్నారు. చిల్లర దొంగతనాల నుంచి ఈవ్ టీజింగ్ యాక్సిడెంట్లు, హత్యలు, మిస్సింగ్ కేసులు, కిడ్నాపులు, అల్లర్లు ఇతర సంచలనమైన కేసులలో నిందితులను సునాయాసంగా పట్టించటంలో సీసీ కెమెరాలు పోలీసులకు తోడ్పాటును అందిస్తున్నాయి. ఎక్కడ అల్లర్లు జరిగిన, అనుమానాస్పద వ్యక్తులు సంచరించినా, ఈవ్ టీజింగ్ త్రిబుల్ రైడింగ్ చేసేవారిని గుర్తించడంలో సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. రాత్రి సమయంలో జరిగే అక్రమ రవాణా, బార్ షాపులకు వచ్చే మందు బాబులను, రౌడీ షీటర్‌లను గుర్తించి చర్యలు తీసుకున్న ఘటనలు గతంలో అనేకం ఉన్నాయి. ప్రస్తుత అధికారులు సీసీ కెమెరాల నిర్వహణను గాలికి వదిలేశారనే విమర్శలు ఉన్నాయి. పట్టణంలో పెరుగుతున్న ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించటంలో పోలీసుల చొరవ చూపటం లేదనే భావించవచ్చు. గతంలో అంకమ్మ చెట్టు, రింగ్ రోడ్డు సెంటర్, నెహ్రూవిగ్రహం సెంటర్, పద్మావతి సెంటర్, బస్టాండ్ సెంటర్లలో ట్రాఫిక్ నియంత్రణకు పోలీసు సిబ్బంది విధులు నిర్వహించే వారు. ప్రస్తుతం ట్రాఫిక్ పోలీస్ ఎక్కడా కనిపించడం లేదని ప్రజలు అంటున్నారు. ఈవ్ టీజింగ్ ,అల్లర్లు జరుగకుండా ఉండేందుకు రద్దీగా ఉండే బస్టాండ్ సెంటర్లో పోలీస్ అవుట్ పోస్ట్ ఏర్పాటు చేశారు. అక్కడ ఒక ఏఎస్ఐ ఇద్దరు పోలీసులు విధులు నిర్వహించేవారు. అలాంటిది నేడు మూతపడింది. బస్టాండ్, స్కూల్స్, కళాశాలలకు వెళ్ళు రహదారులపై చదువుతో సంబంధం లేని పోకిరీలు ఆడ పిల్లలను కామెంట్లు చేస్తున్నారు. గతంలో ఆకతాయిలను అరికట్టేందుకు కళాశాలలకు విద్యార్థినిలు వచ్చేటప్పుడు, వెళ్ళేటప్పుడు ఆ దారుల్లో బ్లూకోట్ వాహనాలతో నిరంతరం పోలీసులు గస్తీ తిరిగే వారు. అలాంటిది నేడు బ్లూకోట్ వాహనాల హారన్లు, వాటిపై వెళ్లే పోలీసు సిబ్బంది మచ్చుకైనా కనిపించటం లేదు. కళాశాలల రోడ్లపైన యువత గుంపులు గుంపులుగా నిలబడటం, ఒక బైక్‌పై ముగ్గురు ఎక్కి అమితమైన వేగంతో కళాశాల విద్యార్థినిలను భయ భ్రాంతులకు గురి చేస్తున్న సంఘటనలు ఉన్నాయి. అయినా పోలీసులు చర్యలు తీసుకుంటున్న దాఖలాలు లేవు. పెనుమూడి వద్ద రాత్రి సమయంలో జరిగే అక్రమ రవా ణాను అరికట్టేందుకు, పగలు సమీప గ్రామ ప్రజలకు పోలీస్ సేవలు అందించేందుకు ఏర్పాటుచేసిన పెను మూడి అవుట్ పోస్టును కూడా తీసివేశారు. ఉన్నతాధికా రులు స్పందించి సబ్ డివిజన్ కేంద్రంలో పోలీసుల సేవలను మరింతగా మెరుగుపరచాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

ఓటర్ల జాబితాలో తొలిగింపు సమర్థంగా నిర్వహిస్తున్నాం

విశాలాంధ్ర - బాపట్ల : ఓటర్ల జాబి తాలో మృతులు, శాశ్వత వల సలు వెళ్లిన వారిని తొలగించే ప్రక్రియ సమర్థంగా నిర్వహిస్తున్నా మని జిల్లా కలెక్టరు పి.రంజిత్ బాషా తెలిపారు. సంక్షిప్త ఓటర్ల సవరణ జాబితా ప్రక్రియపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో బుధవారం కలెక్టర్ ఛాంబర్లో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంక్షిప్త ఓటర్ల సవరణ జాబితా కొరకు 5,29,651 గృహాలను సర్వే చేశామని చెప్పారు. ఓట్ల తొలగింపుల కోసం వచ్చిన 28,925 దరఖాస్తులను పరిశీలించే ప్రక్రియ ప్రారంభంమైందన్నారు. ఇప్పటి వరకు మృతులు, శాశ్వత వలసలు వెళ్లినట్లు 4,494 మంది దరఖాస్తులు, వాటి ధ్రువీకరణ పత్రాలను పరిశీలించి నిర్ధారించామన్నారు. 1,195 దరఖాస్తులను అనర్హమైనవిగా గుర్తించామన్నారు. నూతనంగా ఓటుహక్కు పొందడానికి 30,722 దరఖాస్తులు రాగా 17,827 దరఖాస్తులు అర్హత ఉన్నట్లు గుర్తించామని, 2,785 దరఖాస్తులను తిరస్కరించామన్నారు. అలాగే మార్పులు, చేర్పుల కోసం వచ్చిన 29,574 దరఖాస్తులలో 1,241 తిరస్కరించామని, 18,586 దరఖాస్తులు అర్హత ఉన్నట్లుగా నిర్ధారించామన్నారు. ఓట్ల సవరణ జాబితా పక్కాగా రూపొందించడానికి పారదర్శకంగా ప్రక్రియ చేపట్టామని ఆయన వివరించారు. క్షేత్రస్థాయిలో పరిస్థితులను రాజకీయపార్టీల నాయకులు కలెక్టరు దృష్టికి తెచ్చారు.ఈ సమావేశంలో డి.ఆర్.ఓ కె. లక్ష్మీశివజ్యోతి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు కృష్ణకాంత్, రాజకీయ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వెంకటసుబ్బారావుకు 'గిడుగు' పురస్కారం

విశాలాంధ్ర - మార్టూరు : ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం ఆధ్వర్యంలో తెలుగు భాషా వారోత్స వాలు విజయ వాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో వ్యవహా రిక భాషా పితామహులు గిడుగు రామ్మూర్తి 160వ జయంతి సందర్భంగా అధికార భాషా సంఘం ఛైర్మన్ పి విజయబాబు అధ్యక్షతన రాష్ట్ర ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించింది.ఈ కార్యక్ర మంలో మార్టూరు పట్టణానికి చెందిన పౌరాణిక పద్య కవిత్వం, భగవద్గీత వాగ్గేయకారుడు రామిశెట్టి వెంకట సుబ్బారావుని కృష్ణా జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, శాసనసభ సభ్యులు మల్లాది విష్ణు, అధికారభాషా సంఘం ఛైర్మన్ పి విజయబాబు, సభ్యులు కత్తి వెంకటేశ్వర్లు చేతుల మీద శాలువా కప్పి మెమెంటోతో సత్కరించారు. ప్రభుత్వం ఇస్తున్న పురస్కారానికి ఎంపిక కోసం కృషి చేసిన అధికార బాషా సంఘం సభ్యులు తెలుగు పండిట్ డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లుకూ రామిశెట్టి వెంకట సుబ్బారావు కృతజ్ఞతలు తెలిపారు. నవతరంపార్టీ జాతీయ అధ్యక్షుడు రావుసుబ్రహ్మణ్యం,నవతరంపార్టీ ఎన్టీఆర్ కృష్ణా జిల్లా అధ్యక్షులు ఎనమంద్రు కృష్ణ కిషోర్ శర్మ,ధార్మిక వేత్త గణపతి రెడ్డి,కొమరవల్లిపాడు సొసైటీ అధ్య క్షుడు వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత తోట బ్రహ్మస్వాములు,రామిశెట్టి శివప్రసాద్, విడదల విష్ణు,షేక్ రసూల్ ఖాన్, చిలకలూరిపేట ప్రముఖులు కాసా రామశ్రీను మిత్రమండలి సభ్యులు, బంధు మిత్రులు పాల్గొని అభినందించారు.

టీడీపీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మిని మ్యానిఫెస్టో, భవిష్యత్తుకి గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ కోవెలమూడి రవీంద్ర, నియోజకవర్గ పరిశీలకులు కనకాచారి సూచించారు. బుధవారం స్థానిక పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో 33వ డివిజన్ టీడీపీ కార్యవర్గం సమావేశం జరిగింది.

కేఎల్‌యూలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-తాడేపల్లి : కేఎల్ డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని బీఏ ఐఏఎస్ విభాగం ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలుగు భాషోద్యమ నేత గిడుగు వెంకటరామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి తెలుగు భాషా పరిరక్షణ సమితి సంచాలకులు గోళ్ల నారాయణరావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించగా, ఆర్ట్స్ విభాగాధిపతి డాక్టర్ వెంకటేశ్వర కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్య దైనందిన వ్యవహారంలో సామాన్యుడు వాడే భాషనే కావ్యాలలో కూడా వాడాలని సంకల్పించి, దానిని ఒక ఉద్యమంలాగా మలచి సఫలీకృతుడైన తెలుగు భాషోద్యమ పితామహుడు గిడుగు వెంకటరామ్మూర్తి తెలుగు భాషకు ఎంతగానో సేవలందించారని తెలిపారు. ఆచార్య పైడిపాటి ఉమానాథ శర్మ మాట్లాడుతూ మనం ఎలాగైతే ఇళ్లు, పొలాలు, వంటలను వారసత్వంగా పిల్లలకు ఇస్తున్నామో సంస్కృతిని, భాషను కూడా అదేవిధంగా భవిష్యత్తు తరాలకు అందించాలన్నారు. అదే గిడుగుకి మనం అందించే నిజమైన నివాళి అని అన్నారు. ఆధునిక విద్యా విధానంలో కూడా మాతృభాష ప్రాధాన్యాన్ని ప్రభుత్వాలు నొక్కిచెప్పిన సంగతిని గుర్తుచేశారు. ఈ సందర్భంగా తెలుగు భాష సాహిత్యాలపైన, వ్యాస రచనలతో పాటు, బహుళైచ్ఛిక ప్రశ్నలతో పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారదివర్మ, ప్రో వైస్ చాన్సలర్లు డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, ఎంహెచ్ఎస్ డీన్ డాక్టర్ ఎం.కిషోర్ బాబు, డిప్యూటీ విభాగాధిపతి డాక్టర్ కె.అనిల్ కుమార్, డాక్టర్ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు రెడ్‌క్రాస్ సాయం

విశాలాంధ్ర - నిజాంపట్నం : ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంలో రెడ్ క్రాస్ సొసైటీ ఎల్లప్పుడు ముందు ఉంటుందని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నిజాంపట్నం చైర్మన్ కె.గౌరీశంకర్ అన్నా రు. ఇటీవల మండలంలోని ప్రజ్ఞం పంచాయతీ అట్లవారిపాలెం గ్రామంలో బెల్లంకొండ హనుమంతరావుకు చెందిన పూరిల్లు అగ్ని ప్రమాదంలో దగ్ధమవడంతో నిరాశ్రయులైన బాధిత కుటుంబానికి బుధవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నిజాంపట్నం వారి ఆధ్వర్యంలో ఇంటిపైన వేసుకునే దానికి పెద్ద టార్పాలిన్ ఒకటి, వంటసామగ్రి, వారం రోజులకు సరిపోయే కూరగాయలు, కిరాణా సామాన్లు ఐదు జతల దుస్తులు, బకెట్, మగ్గు మొదలగు వస్తువులను ప్రజ్ఞం పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ శుభకరణ మోహన్‌రావు, రెడ్ క్రాస్ నిజాంపట్నం కమిటీ సభ్యులు బాబు మాష్టారు అందజేశారు. ఈ సందర్భంగా గౌరీ శంకర్ మాట్లాడుతూ తీర ప్రాంతంలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో తామెప్పుడు సేవా, సహాయ కార్యక్రమాలు నిర్వహిం చడానికి ముందుంటామని తెలిపారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ నిజాంపట్నం జాయింట్ సెక్రెటరీ డి.బసవరాజు, పి.నాగేశ్వరరావు సభ్యులు పాల్గొన్నారు.

రెండో విడుత 72 అక్రిడేషన్లు మంజూరు

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లాలో జర్నలిస్టుల రెండవ విడత 72 మందికి అక్రిడేషన్ కార్డులు మంజూరు చేసినట్లు జిల్లా కలెక్టర్ అక్రిడేషన్ కమిటీ చైర్మన్ పి.రంజిత్ బాషా చెప్పారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా అక్రిడేషన్ కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయడం జరుగుతుందని జర్నలిస్టుల ప్రయాణం సౌకర్యం కోసం ఉమ్మడి గుంటూరు, ఉమ్మడి ప్రకాశం జిల్లాలో బస్ పాసులు మంజూరు చేయాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. జర్నలిస్టులకు రైల్వే పాస్‌లు ఇవ్వాలని రైల్వే అధికారులకు చెప్పారు. జర్నలిస్టుల కు హెల్త్ కార్డులు రెన్యూవల్ చేయడానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ స్కూల్స్‌లో ఫీజు రాయితీ కల్పించడానికి ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా అక్రిడేషన్ కమిటీ కన్వీనర్ సమాచార పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కె.సుభాషిణి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ విజయమ్మ,గృహనిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రసాద్,జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులు రాఘవేంద్రరావు, సుబ్రహ్మణ్యం, నరసింహ రావు, బాషా తదితరులు పాల్గొన్నారు.

డాక్యుమెంట్ రైటర్ల నిరసన

విశాలాంధ్ర, తెనాలి : సిఏపిలో స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ కొత్త సాఫ్ట్‌వేర్ తీసుకువస్తోంది. దీని పేరు 2.0 కంప్యూటర్ ఎయిడెడ్ అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ రిజిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ (కార్డ్) సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేసి కార్డ్ ప్రైమ్ సాఫ్ట్‌వేర్ 2.0 వెర్షన్ తీసువచ్చారు. దీనిపై వజ్రాల రామలింగాచారి, సిద్ధం అంజనేయులు రైటర్లు స్పందిస్తూ సదరు పై విధానంతో తమ ఉపాధి కోల్పోవటమే కాక ప్రజలకు ఆన్లైలో రిజిస్ట్రేషన్లు జరిగితే సాఫ్ట్‌కాపీ తప్ప మాతృకం (ఒరిజినల్) ఆనవాళ్ళుండవన్నారు. ఈ విషయం గురించి ప్రభుత్వం పున:పరిశీలించి దీనిపై ఆధారపడిన డాక్యుమెంట్ రైటర్లు వెండర్లూ డిటిపి ఆపరేటర్లు వారి సహాయ కుటుంబాలు ఇబ్బందులు లేకుండా చూడవలసిందిగా ప్రభుత్వానికి తెనాలి సబ్‌రిజిస్ట్రారు కార్యాలయం వద్ద విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పేరయ్య, నందిరాజు రాంబాబు, గ్రంథి రాంబాబు, యార్లగడ్డ రవికుమార్ షేక్ అలి ద్వారకా శ్రీను ప్రభృతులు నిరసనలో పాల్గొన్నారు.

నేడు ఏఎన్‌యూలో సంస్కృత భాషా దినోత్సవం

విశాలాంధ్ర-గుంటూరు : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని తెలుగు, ప్రాచ్యభాష విభాగంలో సంస్కృత భాషా దినోత్సవ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించడం జరుగుతుందని విశ్వవిద్యాలయ తెలుగు శాఖ వారు తెలిపారు. ఈ కార్యక్రమములో ముఖ్యఅతిథిగా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య పి.రాజశేఖర్ పాల్గొంటారని, ఆత్మీయ అతిథిగా ఆర్ట్స్ కామర్స్, లా కళాశాల ప్రాచార్యులు ఆచార్య సిహెచ్ స్వరూప రాణి హాజరవుతారని పేర్కొన్నారు.

హిందూ ఫార్మశీ విద్యార్థినిల ప్రతిభ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : తెలుగు భాషా దినోత్సవం కార్యక్రమంలో భాగంగా చేబ్రోలు హనుమయ్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ వారు నిర్వహించిన చిప్ సోఇరీ-2క23 కార్యక్రమంలో హిందూ ఫార్మశీ కళాశాల విద్యార్థులు చక్కని ప్రతిభ కనపరచారని ఆ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వీ నాగభూషణం తెలిపారు. తెలుగు పద్యాల ఉచ్చారణ విభాగంలో ఫార్మా.డి 5వ సంవత్సరం చదువుతున్న ఎస్.శ్రీవర్ధిని ప్రథమ స్థానం కైవసం చేసుకుందని, అదేవిధంగా క్యారమ్స్ డబుల్స్ విభాగంలో ఎం.ఫార్మశీ విద్యార్థినులు ఆర్.జయంతి, కె.మేఘన ప్రథమ స్థానంలో నిలిచినట్లు పేర్కొన్నారు.

విశాలాంధ్ర బాపట్ల జిల్లా

డార్విన్ చాట్లాకు కలెక్టర్ అభినందన

విశాలాంధ్ర - బాపట్ల : ఆచార్య నాగార్జున విశ్వవిద్యా లయంలో మంగళవారం 39, 40వ స్నాతకోత్సవంలో చీరాల నియోజకవర్గం ఓడరేవు గ్రామ సచివాలయం మత్స్య సహాయకులు డాక్టర్ డార్విన్ చాట్ల డాక్టరేట్ పట్టా అందుకున్నారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ రంజిత్ భాషా డార్విన్‌ను కలెక్టరేట్ చాంబర్‌లో బుధ వారం ప్రత్యేకంగా అభినందించారు. జంతు శాస్త్రంలో పట్టా అందుకున్న డార్విన్ ఫిష్ డైవర్సిటీ, డిఎన్ఏ బార్ కోడింగ్ అండ్ న్యూట్రిషనల్ వ్యాల్యూ ఆఫ్ కమర్షియల్ ఇంపార్టెంట్ గ్రూపర్ ఫిషెస్ ఫ్రమ్ నిజాంపట్నం, సౌత్ ఈస్ట్ కోస్ట్ ఆఫ్ ఇండియా అనే అంశంపై ఆచార్య పి.పద్మావతి పర్యవేక్షణలో పరిశోధనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫిషరీస్ జాయింట్ డైరెక్టర్ డా సురేష్ మరియూ ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డ్ సచివాలయం ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ ఉన్నారు.

వైసీపీ ప్రభుత్వంలోనే అభివృద్ధి

విశాలాంధ్ర - చీరాల రూరల్ : వైకాపా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలన లో అభివృద్ధి పరుగులు పెడుతుం దని చీరాల నియోజక వర్గ వైకాపా ఇంఛార్జి కరణం వెంకటేష్ అన్నారు. మండలంలోని ఈపురుపాలెం - 4 సచివాలయం పరిధిలోని బోయినవారిపాలెం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ ప్రజలు వెంకటేష్‌కు ఘన స్వాగతం పలికారు. ముందుగా సచివాలయం సిబ్బంది, వైకాపా నాయకులతో సమావేశం నిర్వహించారు. అనంతరం ప్రతి ఇంటికి తిరుగుతూ లబ్ధిదారులను కలసి కరపత్రాలను పంపిణీ చేసి పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, మహిళలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రోడ్ల అభివృద్ధికి నిధులు కేటాయించాలి

విశాలాంధ్ర - వేమూరు : చుండూరు మండల గ్రామాల్లో రోడ్లు అధ్వన్నంగా ఉన్నాయని రోడ్ల నిర్మాణా నికి నిధులు కేటాయించి గ్రామాల అభివృ ద్ధికి కృషి చేయాలని బాపట్ల పార్లమెంట్ సభ్యులు నందిగం సురేష్‌ను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కొండా శివ ప్రసాద్ రెడ్డి కోరారు. బుధవారం ఎంపీ కార్యాలయంలో ఆయనను కలిసి వినతి పత్రం అందించారు. వైస్సార్ కాంగ్రెస్ పార్టీకి వెన్నుదన్నుగా ఉండే చుండూరు మండలంలో అభివృద్ధి కార్యక్రమాలు నామమాత్రంగా ఉన్నాయని రోడ్డు లేక మండల గ్రామాల ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. రోడ్ల నిర్మాణానికి ఎంపీ నిధులు కేటాయించి అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. దీనిపై ఎంపీ స్పందించి చుండూరు మండల గ్రామాల్లో రోడ్ల నిర్మాణానికి నిధులు అందిస్తామని శివ ప్రసాద్ రెడ్డికి హామీ ఇచ్చినట్లు ఆయన తెలియజేశారు. ఆయనతో పాటు చుండూరు మండలం పార్టీ నాయకులు కూడా ఎంపీని కలిశారు

దస్తావేజు లేఖరుల నిరసన

విశాలాంధ్ర - చీరాల రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం రిజిస్ట్రేషన్ శాఖలో నూతనంగా ప్రవేశ పెడుతున్న కార్డ్ ప్రైమ్ విధా నాన్ని వ్యతిరేకిస్తూ చీరాలలో ఉన్న దస్తావేజు లేఖరులు నిరసన చేపట్టారు. రాష్ట్ర అసోసియేషన్ నిర్ణయం మేరకు పెన్ డౌన్ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. అందులో భాగంగా చీరాల సబ్ రిజిస్ట్రార్ రాధాకృష్ణమూర్తికి తమ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. పెన్ డౌన్ కార్యక్రమం చేపట్టి, నల్ల రిబ్బన్లు ధరించి సబ్ రిజిస్ట్రార్ కార్యా లయం వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దశాబ్దాల తరబడి ఈ వృత్తినే నమ్ముకుని జీవనం సాగిస్తున్నామని, కార్డ్ ప్రైమ్ విధానం వలన ఉపాధి కోల్పోయి వీధిన పడతామని ఆందోళన వ్యక్తం చేశారు. నిన్న, నేడు చేస్తున్న తమ కార్యక్రమాల ద్వారా ప్రభుత్వం కార్డ్ ప్రైమ్ విధానాన్ని వెనుకకు తీసుకుంటుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. తమ జీవనోపాధికి ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జగదీష్, హేమ్ చంద్, బాలాజీ, హేమసుందర రావు, భాస్కర్ రెడ్డి, భరణీ రావు పాల్గొన్నారు.

స్వీట్ల తయారీలో పరిశుభ్రత తప్పనిసరి

విశాలాంధ్ర - చీరాల : స్వీట్ల తయారీ కేంద్రాల్లో తప్పనిసరిగా శుభ్రతతోపాటు నియమ నిబంధనలు పాటించాలని మున్సిపల్ కమిషనర్ కె రామచంద్రారెడ్డి అన్నారు. పట్టణంలోని రవి స్వీట్స్‌కు సంబంధించిన కర్మానాలో బుధవారం మున్సిపల్ కమిషనర్ అధికారులతో కలసి తనిఖీలను నిర్వహించారు. కార్ఖానాలో పరిశుభ్రత, ఎటువంటి వాతావరణంలో తయారుచేస్తున్నారో క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈ కర్మానాకు సంబంధించి పలు అంశాలపై ఫిర్యాదులు రావటంతో తనిఖీలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇక్కడ అపరిశుభ్రంగా ఉండటంతోపాటు పనికిరాని వ్యర్థాలను కూడా పడేయకుండా ఇక్కడే ఉంచటంతో దోమలు, ఈగలు వ్యాప్తి ఎక్కువగా ఉందన్నారు. దీనికి సంబంధించిన ట్రేడ్ లైసెన్సు పరిశీలించి రద్దుచేయటమా లేక మరలా అన్ని పత్రాలను పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.అప్పటి వరకు కార్ఖానాను మూసివేయమని తెలియజేసినట్లు కమిషనర్ చెప్పారు. కమిషనర్ వెంట పారిశుధ్య పర్యవేక్షకులు ప్రవీణ్, పురపాలక సంఘ సిబ్బంది ఉన్నారు.